




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

బుధవారం 1 అక్టోబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8




## మనమే రూటు మారుద్దాం!

- హెచ్-1బీ వీసా ఫీజు పెంపుతో భారత్‌లోని జీసీసీలవైపు అమెరికా దిగ్గజ కంపెనీల చూపు
- ఇక్కణ్నుంచీ కార్యకలాపాలను పెంచే ప్రణాళికలు
- గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీసీసీల్లో సగానికిపైగా.. అంటే 1700 జీసీసీలు ఒక్క భారతదేశంలోనే ఉన్నాయి.

5



## 68.5 లక్షల ఓటర్ల తొలగింపు

- బిహార్‌లో ఓటర్ల తుది జాబితా వెల్లడి
- కొత్తగా 21.53 లక్షల ఓటర్ల నమోదు
- మొత్తం ఓటర్ల సంఖ్య 7.42 కోట్లు

5



## కక్ష సాధించాలనుకుంటే.. నన్ను ఏమైనా చేయండి

- మా కార్యకర్తల జోలికి రావొద్దు
- తమిళనాడు సీఎం స్టాలిన్‌కు టీవీకే అధినేత విజయ్ విజ్ఞప్తి

# పల్లెల్లో సందడి




- షెడ్యూల్ విడుదలతో మొదలైన హడావుడి
- భవిష్యత్ కార్యాచరణపై నేతలు, కార్యకర్తల దృష్టి
- టికెట్ల కోసం ముమ్మర యత్నాలు.. ఓటర్లకు చేరువయ్యేందుకు ప్రణాళిక
- ప్రచారం నిర్వహణకూ ఏర్పాట్లు
- నెల రోజుల పాటు కొనసాగనున్న ఎన్నికల ప్రక్రియ

హైదరాబాద్

స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవడంతో పల్లెల్లో హడావుడి మొదలైంది. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న వారు.. భవిష్యత్ కార్యాచరణపై దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే టికెట్ ప్రయత్నాలు మొదలు పెట్టిన అన్ని పార్టీల నేతలు, మరోవైపు తాము పోటీ చేయాలనుకునే స్థానాల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఆర్థిక వనరులను, మందీ మార్బలాన్ని సమకూర్చుకునే పనిలో పడ్డారు. మండల, జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీలకు ఐదు దశల్లో ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. కాగా అక్టోబర్ 9న తొలిదశ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీతో మొదలై, నవంబర్ 11న ఫలితాల వెల్లడితో ఈ ప్రక్రియ ముగియనుండడంతో.. దాదాపు నెల రోజులు అభ్యర్థులకు ఖర్చుల మోత మోగిపోతుందనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. దసరా, ఆ తర్వాత దీపావళి పండుగల మధ్యలో ఎన్నికలు జరగనుండటంతో గ్రామాల్లో విందు భోజనాలు, మందు పార్టీల జోరుతో ఎన్నికల హడావుడి పతాకస్థాయికి చేరడం ఖాయమని అంటున్నారు. తొలుత జిల్లా, - మిగతా 2లో

# పర్సంటేజీల దెబ్బకు కాంట్రాక్టర్లు పరార్!

5


- ఢిల్లీకి పంపేందుకు మూటలుంటయ్..గ్యారెంటీల అమలుకు ఉండవా?
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను మరిచారు
- 5 లక్షల భరోసాకార్డు ఎక్కడా..?
- ప్రజల గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- బ్రేక్‌ఫాస్ట్‌ను బంద్ చేసిందెవరు?
- కాంగ్రెస్ సర్కార్ అప్పులపై చర్చ జరగాలి





# కాంగ్రెస్ పాలనలో కమీషన్లు డబుల్

- ముడుపులు చెల్లిస్తేనే బిల్లుల చెల్లింపులు..
- బీజేపీలో 40% ఉంటే ఇప్పుడు 80 శాతం కమీషన్లు
- ముడుపులు ముట్టచెప్పనిదే బిల్లులకు మోక్షం లేదు
- కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్యకు కాంట్రాక్టర్ల లేఖ
- ఏటీఎం సర్కారు అంటూ బీజేపీ తీవ్ర విమర్శలు



# గంటకో రైతు.. ఉరి కొయ్యకు!

- దళితులపై తీవ్ర దాడులు.. ఎక్కడ చూసినా కిడ్నాప్‌లు
- ఎన్సీఆర్బీ-2023 నివేదికలో సంచలన విషయాలు
- రోజుకు సగటున 30 మంది రైతన్నల బలవన్మరణం
- మోదీ హయాంలో దేశంలో అన్నదాతల దుస్థితి ఇది
- రైతు ఆత్మహత్యల్లో టాప్‌లో బీజేపీ, కాంగ్రెస్ రాష్ట్రాలే
- బీజేపీ పాలనలో నేరాలకు అడ్డాగా మారుతున్న దేశం
- ఏడాదిలో 4.5 లక్షల మంది మహిళలపై అరాచకాలు

హైదరాబాద్/న్యూఢిల్లీ

'అచ్చేదిన్' తెస్తామని గద్దెనెక్కిన కేంద్రంలోని మోదీ సర్కారు ప్రజలకు సచ్చేదినాలను చూయిస్తున్నది. బీజేపీ పాలనలో అన్నంపెట్టే రైతన్నకు దిక్కులేకుండా పోయింది. మహిళలను దేవతలుగా పూజించే ఈ పుణ్యభూమిలో ఆడబిడ్డలకు భద్రత కరువయ్యింది. దళితులపై దాడులు - మిగతా 2లో

## వంద శాతం పంటల సాగు

# 5వ తేదీ నాటికి అభ్యర్థుల పేర్లు పంపండి

**ఒక్కో జడ్పీటీసీ స్థానానికి ముగ్గుర్ని ప్రతిపాదించాలి**

**మంత్రులు, డీసీసీ అధ్యక్షులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచన**



హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ స్థానాలకు అభ్యర్థుల పేర్ల జాబితాలను అక్టోబరు 5వ తేదీ నాటికి పీసీసీకి పంపాలని మంత్రులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అన్ని జిల్లాల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులతో సంప్రదించి ప్రతి జడ్పీటీసీ స్థానానికి ముగ్గురు బలమైన.. అర్హులైన అభ్యర్థులను గుర్తించాలని స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం జూమ్ ద్వారా సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు - మిగతా 2లో

# పకడ్బందీగా ఎన్నికల విధులు సమన్వయము గా పని చేయాలి

**ఎన్నికల నియామవళి పైన పూర్తి అవగాహన ఉండాలిలి**
**ప్రిపరేషన్, నిర్వహణ కి ప్రాధాన్యం**
**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా/ అక్షర రేఖ సెప్టెంబర్30** ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు సమన్వయము గా పని చేయాలనీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కి సంబందించి నోడల్ అధికారులకు, రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకి ఎన్నికల విధులు, బాధ్యత లు, నియమ నిబంధన ల పైన శిక్షణ కార్యక్రమం మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యి మాట్లాడుతూ...ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని... ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బాధ్యత నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారిదేనని, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి సమకూర్చడం మొదలగు ప్రతి అంశాలను క్షుణ్ణం గా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ల స్వీకరణ నుండి ఫలితాల ప్రకటన వరకు తీసుకోవాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు చెక్ లిస్ట్ తయారు చేసుకోవాలన్నారు మోడల్ కోడ్ ప్రతులు రాజకీయ పార్టీలకు అభ్యర్థులకు అందించి వాటిని అమలు చేసేలా చూడడం, ఎన్నికల ఖర్చుకు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించడం,మొదల గు అంశాల పైన ఎన్నికల నియమ నిబంధనలపైన పట్టు ఉండాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్( స్థానిక



సంస్థ లు) మాట్లాడుతూ... మ్యాన్ పవర్, బ్యాలట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, మాడల్ కోడ్ అఫ్ కండక్ట్, బ్యాలట్ పేపర్ ముద్రణ తదితర ఎన్నికల నిర్వహణ బాధ్యత లను చేపట్టే నోడల్ అధికారులు తమ విధులను జాగ్రత్త గా నిర్వర్తించాలన్నారు ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా పరిషత్ అదనపు సీఈఓ సరిత, ఎన్నికల నిర్వహణ కై వివిధ అంశాలకు కేటాయించిన ఆర్వో లు, ఏ ఆర్వో లు, మాస్టర్ ట్రైనర్ లు రామరాజ్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు

## గోడౌన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 30** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం బాలాజీనగర్ లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా తనకి చేశారు.గోడౌన్ లో నిల్వ ఉన్న సన్న బియ్యం నాణ్యతను, నిల్వలను తనిఖీ చేశారు..ఈ సన్న బియ్యాం రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లును వారు క్షుణ్ణంగా పరీశీలించారు..ఎగుమతులు దిగుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.. గోడౌన్ లో ఉన్న స్టాప్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు.

## దసరా పండుగ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్.



**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 30, సిద్దిపేట ప్రతినిధి.** దసరా పండగ సందర్భంగా నర్సాపురం,రంగాదాంపల్లి హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ అశ్రిత్ కుమార్ . బారికేడ్,విద్యుత్ దీపాలు ఏర్పాట్లను పరిశీలించారు. వారి వెంట మాజీ చైర్మన్ కడవెరుగు రాజనర్సు గారు, నాయిని చంద్రం (కౌన్సిలర్),వంగ తిరుమల్ రెడ్డి, ప్రేరణ, పృథ్వీ, శ్రీనాథ్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

## గోడౌన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 30** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం బాలాజీనగర్ లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా తనకి చేశారు.గోడౌన్ లో నిల్వ ఉన్న సన్న బియ్యం నాణ్యతను, నిల్వలను తనిఖీ చేశారు..ఈ సన్న బియ్యాం రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లును వారు క్షుణ్ణంగా పరీశీలించారు..ఎగుమతులు దిగుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.. గోడౌన్ లో ఉన్న స్టాప్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు.

## ప్రచురణార్థం పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణ..

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశమైన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 30** ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జెడ్పిటిసి) ఎన్నికలను పారదర్శకంగా నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో స్థానిక సంస్థ ఎన్నికలను పారదర్శకంగా, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5214 వార్డులు, 99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు ఉన్నాయనీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 737 కేంద్రాల్లో ఏర్పాటు చేశామని, మండల గుర్తింపు ప్రకారం 20 జెడ్పీటీసీలు, 283 ఎంపీటీసీలు, 1580 ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్లు, 593 ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 40 జోనల్ అధికారులు, 20 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, 16 ఎస్.ఎస్.టి. టీములు ఏర్పాటు చేసినట్లు



తెలిపారు. జులై 10 నాటికి ఉన్న ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243, మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది కలిపి మొత్తం 8,02,690 మందికి ఓటు వేయడానికి అవకాశం ఉందని తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియ రెండు విడతల్లో, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మూడు విడతల్లో నిర్వహించనున్నామని, ప్రతి విడతలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నుండి వెంటనే అమలులోకి వచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నార

## కోటి రూపాయల పై విలువ గల గంజాయి పట్టివేత.

**మేడ ప్రసాద్ ని అభినందించిన పోలీస్ బాస్**

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 30 అక్షర రేఖ** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర సమీపంలో బూర్గంపహాడ్ మేడ ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి గంజాయి అక్రమ రవాణా పై విశ్వనియత సమాచారం మేరకు సోమవారం చాటుగా మాటు వేసి మెరుపు దాడులు నిర్వహించారు. చింతూరు నుండి హర్యానాకు చెందిన 33దీ 6330 కారుతో పాటు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని, మంగళవారం పాల్వంచ సతీష్ సమక్షంలో మీడియా సమావేశంలో ఓ ప్రకటన విడుదల చేసారు. ఇట్టి గంజాయి సుమారు 204.930 కిలోలుగా దీని విలువ సుమారు కోటి వెల్లడించారు. నిందితుడు హర్యానా రాష్ట్రానికి చెందిన సంజీవ్ కుమార్ తన కార్ ఓనర్ అయిన ప్రిన్స్ కుమార్ ఆదేశాల ప్రకారం చింతూరు వైపు వెళ్లి అక్కడ ప్రధాన్ ఖారా, లఖన్ హంతాల్ వద్ద గంజాయి లోడ్ చేసుకొని తిరిగి హర్యానా వెళు తుండగా పట్టు పడడం జరిగిందని తెలిపారు. ఎస్సై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్కు



తరలించారు. మేడ ప్రసాద్ ని నాగబిక్షం ని వారి సిబ్బంది ని అభినందించిన పోలీస్ బాస్ లు. శభాష్ భద్రాద్రి జిల్లా పోలీస్ అని రాష్ట్రస్థాయి సోషల్ మీడియాలలో ప్రశంసలు కురిపిస్తున్నారు. నిందితుల వివరాలు సంజీవ్ కుమార్ తండ్రి జయ భగవాన్, కార్ డ్రైవర్, కురుక్షేత్ర హర్యానా. పరారీలో ఉన్న నిందితుల వివరాలు ప్రిన్స్ కుమార్ హర్యానా ప్రధాన్ కారా లఖన్ హంతాల్

## సాయి ఆశ్రమాన్ని సందర్శించిన జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి

**జమ్మికుంట, సెప్టెంబర్ 30, అక్షర రేఖ :** జమ్మికుంట మండల తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సాయి ఆశ్రమాన్ని సందర్శించారు. దివ్యంగా పిల్లల హాస్టల్ గదులను, స్పెషల్ క్లాస్ రూమ్స్ ను, శృతి వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఆశ్రమం చాలా బాగుందని, ఆశ్రమం ఎంతోమంది దివ్యాంగ పిల్లలకు చేయూత ఇస్తుందని, ఇంకా చాలామంది దివ్యాంగుల పిల్లల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన అన్నారు. చాలామంది దాతలు ఈ ఆశ్రమానికి



సహకరించాలని, ప్రభుత్వం,దాతలు సహకరిస్తే ఆశ్రమం ఇంకా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. తహసిల్దార్ వెంట జమ్మికుంట ఆర్ఐ గిర్ధవర్ శంకర్ పాల్గొన్నారు.

## జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



**అక్షర రేఖసెప్టెంబర్ 30, 2025-నిర్మల్:-** మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణకు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ అధికారి ఎలక్షన్ కోడ్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఎన్నిలక కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎటువంటి రాజకీయ ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్స్ ఉండకూడదని అన్నారు. రాజకీయ పార్టీల కార్యక్రమాలకు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన వివరాలను అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ఇప్పటికే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, అధికారులు ఎప్పటికప్పుడు చెక్ పోస్టులను తనికి చేస్తూ ఉండాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఎఫ్ఎస్టి, వీఎస్టి, ఎస్ఎస్టీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వివరించారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ముందుగానే వెళ్లి, ఆయా మార్గాల్లో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో చూడాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు విస్తృత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగ ఏర్పాట్లను పరిశీలించిన సిద్దిపేట ఏ సి పి రవీందర్ రెడ్డి.





**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 30, సిద్దిపేట ప్రతినిధి.** తేదీ: 02-10-2025 నాడు జరుగు దసరా పండుగ సందర్భంగా రంగదాంపల్లి చౌరస్తాలో హనుమాన్ టెంపుల్ ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, దేవాలయం కమిటీ సభ్యులు ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రంగదాంపల్లి చౌరస్తా హనుమాన్ టెంపుల్, నర్సాపూర్ గ్రామ శివారు హనుమాన్ టెంపుల్, సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా హనుమాన్ టెంపుల్ వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దసరా సందర్భంగా టెంపుల్ లకు వచ్చే ప్రజలు రాజీవ్ రహదారి మెయిన్ రోడ్ దాటవలసి ఉన్నందున అన్ని జాగ్రత్తలు చర్యలు తీసుకొని రోడ్డు దాటాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా రోడ్డుపై స్టాపర్స్ ఏర్పాటు చేయాలని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ కు సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి ఆనందోత్సవాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలని సూచించారు. పోలీసులు ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలు పార్కు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగదాంపల్లి వార్డ్ కౌన్సిలర్ రేణుక తిరుమల్ రెడ్డి,ఆలయ కమిటీ మెంబర్లు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉస్మానియాలో పిహెచ్డి అడ్మిషన్ పొందిన జూనియర్ లెక్చరర్లు



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్30, అక్షర రేఖ న్యూస్** జగిత్యాల జిల్లాలోని కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో లెక్చరర్ గా పని చేస్తున్న జక్కుల ఉష (మ్యాథ్స్) మరియు మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో లెక్చరర్ గా పని చేస్తున్న ద్యావనపల్లి అనీష్ (మ్యాథ్స్) ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన పిఎచ్డీ లో అడ్మిషన్ సాధించారు. వీరి ఎంపిక పట్ల పలువురు లెక్చరర్లు అభినందనలు తెలియజేశారు.

## సామాజిక పరివర్తనకై భక్తి!!

**ఆధ్యాత్మిక అనుబంధంతో సమాజ సేవ**
**జయ దుర్గా దేవి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి**
**అమ్మ దయవల్ల రామగుండం ప్రజలకు అండగా నిలుస్తా**
**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి**





**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** సామాజిక పరివర్తనకై భక్తి ఎంతో అవసరం అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని జవహర్ నగర్ ప్రాంతంలోని జయ దుర్గా దేవి ఆలయంలో దుర్గామాత దీక్షాపరులకు, భక్తులకు, ప్రజలకు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతగా వ్యవహరించిన వ్యాళ్ల హరీష్ రెడ్డి భక్తులకు, భవాని దీక్షాపరులకు అన్నదానం చేసి మీడియాతో మాట్లాడారు. ఆధ్యాత్మిక అనుబంధంతో సమాజ సేవ అలవడుతుంది అని అన్నారు. జయ దుర్గా దేవి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి అని అన్నారు. రామగుండంలోని రాక్షస పాలన సంహారం జరగాలని జయ దుర్గ దేవి ఆశీస్సులు అందుకు తోడవ్వాలని ప్రస్తుత పాలనపై తీవ్ర ఆరోపణలు చేశారు. అమ్మ దయవల్ల రామగుండం ప్రజలకు అండగా నిలుస్తా అని హామీ ఇచ్చారు.

# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ట కార్యాచరణ

ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు





**అక్షర రేఖ పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేలా పటిష్ట కార్యాచరణ చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం డిసిపి కరుణాకర్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం జిల్లాలో రెండు విడతల్లో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు, మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాలను సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్‌గా గుర్తించి అక్కడ అదనపు భద్రతా బలగాలు మోహరింపజేస్తామని చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వసతులు సక్రమంగా ఉన్నాయో లేదో పంచాయతీ కార్యదర్శులు పరిశీలించాలని ఆదేశించారు. షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసీసీ) అమల్లోకి వచ్చిందని, దానిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా ప్రలోభపెట్టే ప్రయత్నాలు జరిగినా వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల సిబ్బందికి ముందుగానే సమగ్ర శిక్షణ ఇవ్వాలని, ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా రీ-పోల్ అవసరం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నామినేషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించాలని సూచించారు. డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ... అక్రమంగా డబ్బు, మద్యం రవాణా జరిగితే కఠినంగా తనిఖీలు జరిపి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఏసీపీ మడత రమేష్, రెవెన్యూ అధికారులు బి.గంగయ్య, సురేష్, జెడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్యతో పాటు జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్ - 1 పరీక్ష ఫలితాల్లో డీఎస్పీగా ఎన్నికైన సింగరేణి కార్మికుని కూతురు సృజన



**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** ఇటీవల టీఎస్ పిఎస్ సీ గ్రూప్ 1 పరీక్ష ఫలితాలలో 35వ ర్యాంకు సాధించిన రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన సింగరేణి కార్మికుడు గుడెల్లి రాజేశం - రాణి కూతురు గుడెల్లి సృజన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డిఎస్పీగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సృజన డీఎస్పీగా ఎంపిక అవ్వడం పట్ల మాజీ జెడ్పిటిసి మేదరవేన శారద కుమార్ యాదవ్ , మాజీ ఉపసర్పంచ్ దామర శ్రీనివాస్ , చిందం రమేష్, విజ్జగిరి భూమన్న, చేలుకల జోహార్ తో పాటు పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ వారి ఆధ్వర్యంలో కుమారి సంగెపు లక్ష్మీసాహితి మరియు శ్రీ పోనుగోటి ఉపేందర్ కి సత్కారం



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 30** ఇటీవల ప్రభుత్వ నిర్వహించిన గ్రూపు 1 2 పరీక్షలలో ఉత్తీర్ణులై గ్రూపు వన్ లో డీఎస్పీగా నియామకమైనటువంటి వైరా పట్టణం శ్రీ సంగెపు వెంకటేశ్వర్లు కవిత దంపతుల పుత్రిక కుమారి సంగేపు లక్ష్మీసాహితిని కలిసిన శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ బాధ్యులు కుమారి సంగెపు లక్ష్మీసాహితిని అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విధి నిర్వహణలో ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకొని అందరిలో మంచి పేరు తెచ్చుకోవాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇటీవల ఫలితాలు వెలువడిన గ్రూపు 2 పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ఎక్సైజ్ ఎస్సైగా నియామకం పొందిన చింతకాని మండలం చింతకాని గ్రామానికి చెందిన శ్రీ పొనుగోటి శ్రీను భాగ్యమ్మ దంపతుల కుమారుడు శ్రీ పొనుగోటి ఉపేందర్ ని కలిసిన శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ ముఖ్య నాయకులు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పొనుగోటి ఉపేందర్ ని అభినందిస్తూ శాలువాతో సత్కరించి విధి నిర్వహణలో భవిష్యత్తులో మంచి పేరు తెచ్చుకోవాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు రాధాకృష్ణ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు దరిపల్లి కిరణ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎలా సాగరపు ప్రసాద్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపాటి హనుమంతరావు ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్ ట్రెజరర్ కొలిచలం చిరంజీవి. కుల పెద్దలు గుమ్మడిదల వెంకటనారాయణ సంయుక్త కార్యదర్శి గుమ్మడిల్లి సైదారావు సమన్వయకర్త కొత్తపల్లి సరవయ్య పాల్గొని అభినందించారు

# మాంసం విక్రయాలపై అధికారుల పర్యవేక్షణ కరువు

మృతి చెందిన మేకల మాంసం

మార్కెట్లో విచ్చలవిడిగా అమ్మకాలు

వ్యాపారులకే అండదండలు ప్రజల్లో ఆగ్రహం





**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** మాంసం విక్రయాలపై అధికారుల నిఘా పూర్తిగా లేకపోవడంతో ముత్తారం మండలంలో మృతి చెందిన మేకల మాంసం బహిరంగంగా విక్రయాలు జరుగుతున్నాయి. సద్దుల బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో డిమాండ్ పెరగడంతో అనారోగ్యంగా ఉన్న, మృతి చెందిన మేకలు గొర్రెల మాంసాన్ని తెచ్చి బహిరంగంగా విక్రయిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమ్ముడుపోని మాంసాన్ని ఫ్రిజ్‌లో నిల్వ చేసి మరుసటి రోజు విక్రయిస్తున్నారని మాంసం కోసం వచ్చిన వినియోగదారులే చెబుతున్నారు. ఇది ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదం కలిగించే అంశమని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు. పశువైద్య శాఖ అధికారులు పశువులు ఆరోగ్యంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేయాల్సింది పోయి ఎక్కడా కనిపించడం లేదు. వ్యాపారుల నుండి మామూలు తీసుకోవడమే ఈ నిర్లక్ష్యానికి కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ నిర్లక్ష్యం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసి మాంసం విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టి ఆరోగ్యకరమైన మాంసం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మండల వైద్యాధికారిని ఫోన్ ద్వారా సంప్రదించే ప్రయత్నం గత ఐదు రోజులుగా చేస్తున్నప్పటికీ ఫోన్‌కి సమాధానం ఇవ్వకపోవడం ప్రజల్లో మరింత అనుమానాలు రేకెత్తిస్తోంది.

# సమిష్టి కృషితో 100 సాధిస్తాం!

ఉత్పత్తిపైనే స్పెషల్ ఫోకస్ కార్మికుల రక్షణకే ప్రాధాన్యత

సారీ దసరాకు నో సెలబ్రేషన్స్




**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** సింగరేణి సంస్థ మనుగడకోసం ఉత్పత్తిపైనే ప్రత్యేక దృష్టి పెట్టామని ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ తెలిపారు. మంగళవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ "సమిష్టి కృషితో సెప్టెంబర్ నెలలో 110 బొగ్గు ఉత్పత్తి సాధించాం. ఇప్పటివరకు వార్షిక ఉత్పత్తిలో 91 పూర్తి చేసుకున్నాం. కార్మికుల రక్షణతో పాటు ఉత్పత్తిపైనే ప్రధాన ప్రాధాన్యత ఇస్తున్నాం" అని చెప్పారు. స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో రెండు కొత్త కోర్సులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని ఆయన తెలిపారు. అలాగే వోల్వో ట్రైనింగ్ కూడా ఇవ్వనున్నట్టు వివరించారు. సింగరేణి ఏరియాలో కొత్త ఆసుపత్రి త్వరలో ప్రారంభమవుతుందని, దీంతో కార్మికులకు మరియు వారి కుటుంబాలకు విభిన్న వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని జీఎం వెల్లడించారు. దసరా వేడుకలకు నో తాజాగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా దసరా పండుగ వేడుకలు ప్రజలకు అసౌకర్యం కలిగించే అవకాశం ఉందని, అందువల్ల ఈసారి "సారీ దసరాకు నో సెలబ్రేషన్స్" అని జీఎం ప్రకటించారు. ఈ సమావేశంలో యస్.ఓ 2 జియం ఎల్.రమేష్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్ రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఐఈడీ యస్.ఇ. రాజన్న, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ జడ్పిటిసి సీటు సిపిఐకే కేటాయించాలి

: వామపక్షాల డిమాండ్



**అక్షర రేఖ పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** పెద్దపల్లి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మొదలైన నేపథ్యంలో కాంగ్రెస్ సిపిఐ పొత్తు మళ్లీ చర్చనీయాంశమైంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం కొత్తగూడెం నియోజకవర్గాన్ని సిపిఐకి కేటాయించి, కాంగ్రెస్ విజయాన్ని సాధించుకుంది. అలాగే నల్లగొండ జిల్లాలో ఎమ్మెల్సీ సీటు ఇచ్చి పొత్తు ధర్మం నిలబెట్టుకుంది. అదే తరహాలో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్, సిపిఐకి సీట్లు ఇవ్వాలని వామపక్ష శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి. సుల్తానాబాద్‌లో వామపక్షాల బలం సుల్తానాబాద్ మండలంలో కార్మిక పోరాటాల సంఘాలు, వామపక్ష శక్తులు బలంగా ఉన్నాయి. ఇండస్ట్రియల్ ఏరియాలో రైస్ మిల్లులు, గోదాములు, హమాలీలు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మిడ్‌డే మీల్ వర్కర్లు, మున్సిపల్ గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో ఉండటంతో వామపక్షాలకి మంచి బలగం ఉంది. ఈసారి సుల్తానాబాద్ జడ్పిటిసి సీటు బీసీ జనరల్‌గా ఉండటం వల్ల, సిపిఐకి ఈ సీటును కాంగ్రెస్ విడిచిపెట్టాలని వామపక్ష నాయకత్వం గట్టిగా కోరుతోంది. పొత్తు ధర్మం నిలబెట్టాలంటున్న సిపిఐ సిపిఐ, పొత్తు ధర్మం కాపాడటమే కాకుండా, తమకు కలిగిన ప్రభావాన్ని కాంగ్రెస్ పరిగణనలోకి తీసుకోవాలని కోరుతోంది. సుల్తానాబాద్ జడ్పిటిసి సీటు లేదా ఎంపీటిసి స్థానాలు (కదంబపూర్, తొగర్రాయి) ఏదో ఒకటి తప్పక సిపిఐకి ఇవ్వాలని వారు హైకమాండ్‌ను ఒత్తిడి చేస్తున్నారు. ఇవ్వకపోతే స్వతంత్రంగా పోటీ.. కడారి సునీల్ ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ మాట్లాడుతూ... "అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క ఎమ్మెల్యే సీటు సిపిఐకి ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ కృషితో లాభపడింది. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తు ధర్మం పాటించాలి. సుల్తానాబాద్ జడ్పిటిసి సీటు లేదా కనీసం ఎంపీటిసి సీటు ఇవ్వాలి. లేకపోతే మిగతా వామపక్ష శక్తులను కలుపుకొని సిపిఐ బలంగా పోటీలో నిలుస్తుంది" అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ త్యాగం చేస్తుందా..? ఇప్పుడు కాంగ్రెస్ హైకమాండ్, పెద్దపల్లి జిల్లా సిపిఐ డిమాండ్లపై ఏ నిర్ణయం తీసుకుంటుందన్నదే ఆసక్తికర అంశంగా మారింది. సిపిఐకి సీటు ఇస్తూ పొత్తు ధర్మం నిలబెడుతుందా..? లేక ఓటమి పోటీలోకి వామపక్షాలను నెట్టేస్తుందా అన్నది వేచి చూడాలి.

## దుర్గాదేవిని దర్శించుకున్న మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచ్



**రాయికల్ మండలం, అల్లీపూర్ గ్రామం సెప్టెంబర్ 30 అక్షర రేఖ న్యూస్** అల్లీపూర్ గ్రామంలో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో 36వ శరన్నవ్రాత్రోత్సవాల భాగంగా మంగళవారం రోజున మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ బాలేచంద్రశేఖర్ శోభారాణి దంపతులు దుర్గాదేవిని దర్శించుకొని గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకొని ఒడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో అర్చకులు భువనేశ్వర్ దంపతులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది

## జగిత్యాలలో ఘనంగా జరుపుకున్న సద్దుల బతుకమ్మ వేడుకలు



**జగిత్యాల , సెప్టెంబర్ 30,అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణం అరవింద్ నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో సోమవారం రోజున సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వందలాది బతుకమ్మలు పోటీకి రాగా 10 బతుకమ్మలకు గీతా సిల్క్ హౌస్ అధినేత కస్తూరి లహరి, బహుమతులు ప్రధానం చేశారు. విజేతలకు మాజీ మున్సిపల్ చైర్మన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చైర్మన్ భోగ శ్రావణి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గుడి కందుల శ్రీనివాసు, వీరబత్తిని శ్రీనివాసు, కొత్త మోహన్ ,బట్టు సునీల్,ఎలగందుల నాగభూషణం, అనంతుల ప్రేమ్ కుమార్,రావికంటి రాములు,మానుక సంతోష్,ఎర్ర రంజిత్ కుమార్, కొత్తపెల్లి శ్రీనివాస్,కొత్త పెల్లి నాగభూషణం,ఊటూరి అశోక్,కే ఎల్ వి కృష్ణ, సామాజిక కార్యకర్త తవు టు రామచంద్రం, బేతి కృష్ణారెడ్డి, ఎన్నాకుల అశోక్ బట్టు అరుణ్ కుమార్ ఊటూరి ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన జమ్మికుంట మాజీ వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి



**జమ్మికుంట, సెప్టెంబర్ 30, అక్షర రేఖ :** మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియాలో యువశక్తి యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ,దేశిని స్వప్న కోటి మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బొద్దుల అరుణ రవీందర్, ఎలగందుల శ్రీహరి స్వరూప, పిట్టల శ్వేత రమేష్, దేశిని రాధా సదానందం, భవాని భక్తులు మర్రి మల్లికార్జున్, ఉడుత వెంకటేష్, అఖిల్, ఖలీల్, సునీల్, యువశక్తి యూత్ నాయకులు మారుతిరెడ్డి, వినోద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్మికులపై దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి!!

ఆయురారోగ్యాలతో జీవించాలి

నియోజకవర్గం అభివృద్ధికి శక్తిని అందించాలి

"రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లి





**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** కార్మికులపై దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం సింగరేణి ఏరియా వర్క్ షాప్ లోని దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...... దుర్గాదేవి ఆశీస్సులతో కార్మికులు వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో జీవించాలి అని, నియోజకవర్గం అభివృద్ధికి శక్తిని అందించాలి అని కోరారు. అనంతరం ఆర్జీవన్ జనరల్ లలిత్ కుమార్ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి దుర్గాదేవి ప్రసాదాలు అందజేశారు.

## జిల్లాలో అందించిన సేవలకు ధన్యవాదాలు...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిజిల్లా కలెక్టర్ ను కలిసిన ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం సిబ్బంది



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 30సెప్టెంబర్-30:** ఎన్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది జిల్లాలో అందించిన సేవలకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ధన్యవాదాలు తెలిపారు. ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం జిల్లాలో 3 నెలలుగా సేవలు అందించి తిరిగి హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కలెక్టరేట్ లోని వారి ఛాంబర్ లో కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్.డి.ఆర్. ఎఫ్. సిబ్బంది జిల్లాలో మూడు నెలల పాటు అందించిన సేవలకు ధన్యవాదాలు తెలిపారు. మూడు నెలల పాటు జిల్లాలో ఉండడంతో జిల్లా యంత్రాంగం ధైర్యంగా ఉందని, భారీ వర్షాలు సందర్భంగా చింతకానిలో వరద సమయంలో నదిలో చిక్కుకున్న సంఘటన సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడడం జరిగిందని, అంతేకాకుండా ఎస్డిఆర్ఎఫ్ బృందం, ఆపద మిత్రులకు శిక్షణ అందించి ఆపద సమయంలో తీసుకోవాల్సిన మెళకువలు అందించి నిష్ణాతులు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు యువత తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బొంగురాల రాజేష్ నియామకం



**జగిత్యాల, సెప్టెంబర్30, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం తెలంగాణ మున్నూరు కాపు యువత ఆధ్వర్యంలో మున్నూరు కాపు యువత జగిత్యాల జిల్లా అధ్యక్షులు మొగిలి సతీష్ అధ్యక్షతన జగిత్యాల జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు జగిత్యాల జిల్లా ధర్మపురికి పట్టణానికి చెందిన సీనియర్ విలేకరి బొంగురాల రాజేష్ ని మున్నూరు కాపు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పటేల్ మున్నూరు కాపు యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాద క్రాంతి. రాజేష్ తో పాటు మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శులుగా సాట్లపల్లి శ్రీధర్ పటేల్ గరుబ్, గుర్రం సమ్మయ్య పటేల్ , మున్నూరు కాపు యువత జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి పవన్ పటేల్ , జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మున్నూరు కాపు యువత మండల అధ్యక్షుడిగా సుంకం ప్రశాంత్ పటేల్ ని, బుగ్గారం పట్టణ మున్నూరు కాపు యువత అధ్యక్షులుగా భారతం గంగాధర్ పటేల్ తదితర గ్రామ శాఖ కమిటీలను ఈ సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వన్నమల ప్రవీణ్ కుమార్ పటేల్ మున్నూరు కాపు యువత సంఘం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ చింతపండు మహేందర్ పటేల్ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మిడిశెట్టి మోహన్ పటేల్ మున్నూరు కాపు యువత జిల్లా ఉపాధ్యక్షులు పూదరి రమేష్ పటేల్ , ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి సోమేశెట్టి రమేష్ పటేల్ , తదితరులు అనంతరం ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నీ సందర్శించి ఆ భగవంతుని యొక్క ఆశీస్సులు తీసుకున్నారు.

## వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన రేచర్ల మల్లేశ్వరి కి సన్మానం...


స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి టీపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు కి కృతజ్ఞతలు తెలిపిన రేచర్ల మల్లేశ్వరి..





**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్/30** వైరా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన రేచర్ల మల్లేశ్వరి కి టీపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఘనంగా సన్మానించారు. అనంతరం వ్యవసాయ డైరెక్టర్ రేచర్ల మల్లేశ్వరి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గట్ల రంగారావుకి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. తన పదవికి న్యాయం చేస్తానని ఒక రైతుబిడ్డగా, రైతుల పక్షాన నిలబడుతానని రైతులు పండించిన ప్రతి గింజను, కొనుగోలు చేసే విధంగా సహకరిస్తానని అన్నారు. వ్యవసాయ పంటను నిల్వ చేయడానికి గోదాం లో కావాల్సిన సౌకర్యాల కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో. కట్ల రంగారావు, కట్ల నాగరాజు, కట్ల సంతోష్, నార్ల రమేష్, దగ్గుపాటి వీరరాజు,భాస్కర్, రేచర్ల నాగేశ్వరరావు,రేచర్ల రామారావు, ఆది శ్రీకాంత్ (బాబి), రేచర్ల పుల్లయ్య,రేచర్ల ప్రభాకర్ రావు, రేచర్ల రాముడు, రేచర్ల సాయిరాం, వీరబాబు. తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల గ్రామంలో దసరా బ్రహ్మోత్సవాలు




**రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామం సెప్టెంబర్ 30 అక్షర రేఖ న్యూస్** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో దసరా బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సింహ వాహనంపై శ్రీవారు శ్రీదేవి, భూదేవి ల సమేతంగా పల్లకిలో పురవీధుల గుండా, శ్రీ వెంకటేశ్వర భజన మండలి వారి గానామృతాల మధ్య ఊరేగుతూ గడి ఆవరణలో అందరికీ దర్శన భాగ్యం కలిగించారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో పండితులు శ్రీరామా చార్యులు, నాయకులు సామల వేణు, కొమ్ముల ఆదిరెడ్డి, నిరటి శ్రీనివాస్, కొల్లూరు వేణు, సోమనారాయణరెడ్డి, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లారెడ్డి, కనపర్తి శ్రీనివాస్, కొడిమ్యాల లింగమూర్తి, జవాజి నారాయణ గౌడ్, కోటగిరి రాజేశం, నేరెళ్ల లక్ష్మయ్య, ఉట్నూరి హనుమాన్లు, గంగపుత్ర సంఘ సభ్యులు,బెజ్జరం లక్ష్మి, గట్ల సుప్రియ, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బోనాల పండుగ




**రాయికల్ మండలం, అల్లీపుర్ గ్రామం సెప్టెంబర్ 30 అక్షర రేఖ న్యూస్** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో కచేరి వాడ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది మహిళామూర్తులు ఉపవాసం ఉండి భక్తి శ్రద్ధలతో బెల్లం అన్నం వండి బోనం నెత్తిమీద పెట్టుకొని డిజె సౌండ్ , డప్పు వాయిద్యాలతో పురవీధుల గుండా పోతురాజుల విన్యాసంతో శివసత్తుల విన్యాసాలతో ముందుకు వెళ్తూ అమ్మవారికి బోనం సమర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి



**: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్** మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, సెప్టెంబర్ 30(అక్షర రేఖా న్యూస్): మంగళవారం ఐడిఓసీ కార్యాలయపు వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా రాజకీయ పార్టీలు ఎన్నికలలో పాటించాల్సిన నియమ, నిబంధనల గురించి జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమలులో వచ్చినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎలాంటి రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు నిర్వహించరాదని సూచించారు. జిల్లాలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించే వారిపై ఎన్నికల సంగం నిబంధనలు మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే నేరుగా 9391942254 ఫిర్యాదు చేయవచ్చునితెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కోడ్ అమలులో ఉన్నందున రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి అనుమతి లేదని వివరించారు. రాజకీయ పార్టీలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించొద్దని సూచించారు. జిల్లాలో మెదక్,నర్సాపూర్ ,తూప్రాన్, రామాయ పేట్ మున్సిపాళ్లను మినహాయిస్తూ మిగిలిన గ్రామపంచాయతీలలో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి.





**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, సెప్టెంబర్ 30(అక్షర రేఖా న్యూస్):** సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మెదక్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో బతకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. రామాలయం ప్రధాన అర్చకుడు భాష్యం మధుసూదన చారి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ మహిళా కౌన్సిలర్లు,మహిళలు కలసి గౌరమ్మకు పూజలు చేశారు. ఈ బతుకమ్మ వేడుకల్లో పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని మహిళలు తీరొక్కపూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ,చిన్నారులు యువతులు, మహిళలతో కలిసి లయబద్ధంగా బతుకమ్మ ఆడి పాటలు పాడరు. ఈ సందర్భంగా .పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి హయంలో తెలంగాణ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నామని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను తొలగించారని అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని అన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. అనంతరం స్థానిక చెరువుల్లో పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మా' అంటూ వీడ్కోలు పలికి, ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ మహిళా కౌన్సిలర్లు సులోచన ప్రభు రెడ్డి, విజయలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఆర్కే.శ్రీనివాస్ మాయ. మల్లేశం, నాయకులు లింగారెడ్డి, గడ్డమీద కృష్ణ గౌడ్, ఏనుగుల. రాజు, మేడిశెట్టి .శంకర్, ఇస్మాయిల్,మోహన్ నాయక్, శ్రీను నాయక్, స్వామి నాయక్ , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పూలను పూజించే సంస్కృతి మనది

లయన్స్ ఆధ్వర్యంలో బహుమతులు

ఆడపడుచులు ఆత్మగౌరవ ప్రకృతి ప్రేమకు ప్రతీక బతుకమ్మ పండుగ

డాక్టర్ కాప మురళీకృష్ణ




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 30** వైరాలో సాయి మందిరంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ బతకమ్మలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వైరా క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఆడపడుచుల ఉన్నత్యానికి ప్రతికైన బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఎంగిలి పూలను వెదజల్లుకునే అమావాస్య నుంచి 9 రోజులు పాటు ఆడబిడ్డలు అందరూ కలిసి కీరొక్క పూలు తీరక రంగులతో బతకమ్మను ఆడుకొని నేడు జరుపుకునే పెద్ద బతుకమ్మగా గొప్పగా చేసుకుంటామని చెప్పారుదేశంలో పూలతో చేసుకునే ప్రకృతి దేవతగా పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి మహిళల ఆత్మ గౌరవాన్ని ప్రకృతి ప్రేమకై ప్రత్యేకగా కొలిచే గొప్ప పండుగ బతుకమ్మ అని మురళీకృష్ణ అన్నారు ఇలాంటి సంస్కృతి మన తెలంగాణలో ఉందని చెప్పారు ప్రజలందరూ వేడుకగాఆనందోత్సవాలతో దసరా పండుగను జరుపుకోవాలని అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ శ్రీమతి మాది నేని సునీతఆధ్వర్యంలోబహుమతులను అందజేశారు మొదటి బహుమతిని రీజియన్ చైర్మన్ చలువాది నగేష్ అందించిన బహుమతిని ముఖ్య అతిథి డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతులు మీదుగా అందించారు రెండో బహుమతి ఎజ్జ గాని లక్ష్మికి లగడపాటి ప్రభాకర్ రావు అందించారు మూడో బహుమతిని కళ్యాణికి జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు అందించారు. నాలుగో బహుమతి మిద్దె వెంకటరమణకు క్లబ్ సెక్రటరీ చెరుకూరు శ్రీనివాసరావు అందించారు. ఐదో బహుమతిని మహిళా కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత వెంకటరమణకు ఆమె చేతుల మీదుగా అందించారు అనంతరం ప్రతి బతకమ్మకు కన్సిలేషన్ బహుమతులను వనమా విశ్వేశ్వరరావు ఉంద్రు శ్యాంబాబు నూకల శ్రీనివాసరావు మిట్టపల్లి సత్యంబాబు మాది నేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ చింతలపూడి వెంకటేశ్వరరావు నూకల ప్రసాదరావు కొల్లా రాంబాబు మరికంటి రాంగోపాల్ మందిర కమిటీ సభ్యులు లగడపాటి బోస్ నల్లమోతు వెంకటేశ్వరరావు తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె సుబ్బారావు తదితరులు అందించారు .అనంతరం కమిటీ వారి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మను ఊరేగింపుగా నిమజ్జనం చేశారు.

## టేబుల్ టెన్నిస్ ఇండోర్ స్టేడియం ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు..

పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 30** ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ ఇండోర్ స్టేడియం ను వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. .ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళగంగారాం ,వైస్ చైర్మన్ కాపా సుధాకర్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ తల్లాడ/ సెప్టెంబర్ 30** తల్లాడ మండలం అంబేద్కర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్సకట్ల బాబు మనవడు జున్ను మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని అక్షింతలు వేసి దీవించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారం , తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ . ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్సకట్ల బాబు ఆధ్వర్యంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారం కి, వైస్ చైర్మన్ కాపా సుధాకర్ కి ఘనంగా శాలువాలతో వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి రవి, రాజు, తాళ్ల వెంకటేశ్వర్లు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ ,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కూమారి పూజ



**జగిత్యాల, సెప్టెంబర్30. అక్షర రేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్డులో శ్రీ భక్త మార్కండేయ దేవాలయం లో గత వారం రోజులుగా దసరా నవరాత్రుల ఉత్సవంలో భాగంగా 2025 సెప్టెంబర్30 బుధవారం రోజున కూమారి పూజలు ఘనంగా నిర్వహించారు ఈ కూమారి పూజలో భాగంగా చిన్నారులను అమ్మవారి వద్ద పూజలు చేపించి వారిని అమ్మవారిలా భావిస్తూ పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అలుసా దయాకర్-జయ దంపతులు , ఆలయ అధ్యక్షులు బోగ గంగాదర్ ఉత్సవ కమిటీ సభ్యులు, అకుబత్తిని (గౌరి) శ్రీనివాస్, కస్తూరి రాంబాబు , కోక్కుల రాజేష్ , ఎలిగేటి నర్సయ్య, కురిక్యల సర్వేశ్వర చెట్ పెల్లి సుధాకర్ భక్తులు, పద్మశాలి కుల సభ్యులు తదితరులు పలుగొన్నారి

# ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, సెప్టెంబర్ 30(అక్షర రేఖా న్యూస్):** మంగళవారం ఐడిఓసీ కార్యాలయపు వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా రాజకీయ పార్టీలు ఎన్నికలలో పాటించాల్సిన నియమ, నిబంధనల గురించి జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమలులో వచ్చినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎలాంటి రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు నిర్వహించరాదని సూచించారు. జిల్లాలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించే వారిపై ఎన్నికల సంగం నిబంధనలు మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే నేరుగా 9391942254 ఫిర్యాదు చేయవచ్చునితెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కోడ్ అమలులో ఉన్నందున రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి అనుమతి లేదని వివరించారు. రాజకీయ పార్టీలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించొద్దని సూచించారు. జిల్లాలో మెదక్,నర్సాపూర్ ,తూప్రాన్, రామాయ పేట్ మున్సిపాళ్లను మినహాయిస్తూ మిగిలిన గ్రామపంచాయతీలలో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండగగా దుర్గా దేవి తెప్పోత్సవం



**రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామం సెప్టెంబర్ 30 అక్షర రేఖ న్యూస్** దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మండలంలోని ఇటిక్యాల గ్రామంలో నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి 9వ అవతారం సందర్భంగా గ్రామ శివారులో గల చెరువులో కన్నులపండువగా తెప్పోత్సావాన్ని నిర్వహించారు. అనంతరం మండపంలో భక్తి శ్రద్ధలతో వేద పండితులు మునుగోటి కౌశిక్ శర్మ మరియు ఉపేంద్ర శర్మ చండియాగం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి సభ్యులు స్వాములు గంగపుత్ర సభ్యులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మణిద్వీప మహాశక్తి పీఠంలో మహా దుర్గ దేవిగా అమ్మవారి దర్శనము




గాయత్రి నగర్ మీర్పేట్ పరిధిలో ఎస్ బి ఐ బ్యాంక్ సమీపంలో ఉన్న శ్రీ దుర్గా మాత ఆలయములలో నవరాత్రులలో ఉదయమే అమ్మవార్లకు అభిషేకము అనంతరము ప్రత్యేక అలంకరణలో భక్తులకు శ్రీ మహా చండీగా అలంకారములో దర్శనమిచ్చారు. వేద పండితుల ద్వారా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్ల దర్శనము చేసుకోవాలి అన్నారు. రేపు దుర్గదేవిగా అలంకారముతొ దర్శనమివ్వనున్నారు అని అన్నారు

# అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



**(అక్షర రేఖ) రాజేంద్రనగర్ సెప్టెంబర్ 30:** తెలంగాణ ఆత్మకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఎర్రబోర్డ్ ప్రాంతంలో అంగరంగ వైభవంగా జరిపారు. పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు సద్దుల బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేయగా, చిన్నారుల నుంచి పెద్దల వరకు ఉత్సాహంగా పాల్గొసాంకీర్. సందర్భంగా శ్రీమతి సాంకీర్తన మరియు ఎక్స్ కార్పొరేటర్ విజయమ్మ మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక. ప్రకృతిని సన్మానిస్తూ, భూమాతకు కృతజ్ఞతలు తెలుపుతూ జరుపుకునే ఈ పండుగ ప్రతి ఆడబిడ్డకు గౌరవాన్ని ఇస్తుంది" అని తెలిపారు.ప్రతి ఇల్లు బతుకమ్మతో కళకళలాడగా, స్థానికులు కలిసి ఊరేగింపుగా బతుకమ్మను తీసుకెళ్లి నీటిలో నిమజ్జనం చేశారు. పూల సువాసనలతో, పాటల ఎర్రబోర్డ్ మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# మన్సూరాబాద్ పెద్ద చెరువులో బతుకమ్మ కోలాహలం

పూల పరిమళం, పాటల మాధుర్యం,
ఐక్యత ప్రతీకగా సద్దుల బతుకమ్మ వేడుకలు
జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్ అక్షర రేఖ ప్రతినిధి** జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి నేతృత్వంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణం మహిళలతో, యువతులతో కిటకిటలాడిందని తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ పరిసర కాలనీల ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా పాటలు పాడుతూ, ఆటలతో ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద సంఖ్యలో పరిసర కాలనీల మహిళలు, యువతులు హాజరై బతుకమ్మ పండుగను మరింత భక్తి, ఆనందాలతో కోలాహలంగా మార్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్, వేములయ్య గౌడ్, ఆదినారాయణ రెడ్డి, బుడ్డ సత్యనారాయణ, నాంపల్లి రామేశ్వర్, మోరిశెట్టి సంతోష్ కుమార్, దామోదర్ గౌడ్, పాతూరి శ్రీధర్ గౌడ్, యంజాల జగన్, సాయిరాం గౌడ్, జయతేజ, చంద్రశేఖర్ మరియు పరిసర కాలనీల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపుల మాయాజాలం లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది

నామమాత్రంగా డ్రగ్ ఇన్ స్పెక్టర్ల తనిఖీలు

**జనగామ జిల్లా/ అక్షర రేఖ ) సెప్టెంబర్30** జిల్లాల్లో మందుల షాపులు బినామీ వ్యక్తులే నిర్వహిస్తున్నారు. ప్రొఫెషనల్ ఫార్మసిస్టు ఆధ్వర్యంలో అవగాహన ఉన్న సిబ్బందితో మాత్రమే దుకాణాలను నిర్వహించాలి. చాలా మంది తక్కువ వేతనంతో యువకులకు పనిలో పెట్టుకుంటున్నారు మెడికల్‌పై పరిజ్ఞానం లేని వ్యక్తులు షాపులను నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు, ఏడీలు మెడికల్ షాపుల నిర్వాహకులతో ఒప్పందాలు చేసుకొని నిబంధనలకు పాతరేస్తున్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో ఒప్పందాలు చేసుకొని మందుల దుకాణాలు నిర్వహిస్తున్నారు...?మామూళ్ల మత్తులో. కొందరు అధికారులు డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ యాక్ట్ ప్రకారం ప్రతీ మెడికల్ షాపులో రిజిష్టర్డ్ ఫార్మసిస్టు ఉండాలి. బి -ఫార్మసీ, ఎం ఫార్మసీఇలా ఏదో ఒక ఫార్మసీ కోర్సు చేసిన వారు మాత్రమే మెడికల్ షాపు నిర్వహించాలి.. మెడికల్ షాపులకు అనుమతిచ్చే సమయంలో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు ఫార్మాసిస్టు ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయాలి. ఏరియా ఇన్‌స్పెక్టర్లు ఈ బాధ్యత నిర్వర్తించాలి. కానీ కొందరు ఏరియా ఇన్‌స్పెక్టర్లు మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. పర్సంటేజీలు మాట్లాడుకొని. జనరిక్, నాన్ జనరిక్ అనే తేడా లేకుండా షాపుల నిర్వాహకులు ఔషధ కంపెనీలతో పర్సంటేజీలు మాట్లాడుకొని వైద్యులతో కుమ్మక్కై ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని మెడికల్ షాపులు, కెమిస్ట్ డ్రగిస్ట్ ఏజెన్సీలపై దృష్టిసారించి నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి అని కోరుకుంటున్నాం

## ఘనంగా బిజెపి సీనియర్ నాయకులు నోముల దయానంద్ గౌడ్ జన్మదిన వేడుకలు



**అక్షర రేఖ ఎల్బీనగర్ ప్రతినిధి :**ఇంజాపూర్ మాజీ సర్పంచ్, భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నోముల దయానంద్ గౌడ్, జన్మదిన వేడుకలు వారి స్వగృహంలో ఘనంగా జరిగాయి. నియోజిక వర్గం మున్సిపాలిటీలకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో,యువ మోర్చా రాష్ట్ర నాయకులు మల్లెల ప్రేమ్ సాయి, రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చి గల్ల రమేష్, తుర్కయంజాల్ బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి, బి.నవీన్ గౌడ్, సుమన్ గౌడ్,దాసు, శ్రీనాథ్, సాయి, శివ, అజయ్, పవన్, ప్రవీణ్, సురేష్, కళ్యాణ్, ఎన్ కేజీ టీం అభిమానులు, పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి, బతుకమ్మ కు ప్రత్యేక స్థానం:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, సెప్టెంబర్ 30(అక్షర రేఖా న్యూస్):** మెదక్ పట్టణం లోని రామాలయం గుడిలో కుటుంబ సభ్యులతో బతుకమ్మ సంబరాల్లో పాలుపంచుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులు. తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పిస్తూ ప్రకృతిలో లభించే పూలను బతుకమ్మగా పేర్చి దేవతగా పూజించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి రోజుకు ఒక తీరుగా పూజించి ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పించడం ద్వారా తెలంగాణ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరుగుతుందని తెలిపారు.ప్రకృతిని పూజించే సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ వేడుక అని అన్నారు. మహిళలందరూ కలిసి సంతోషంగా జరుపుకునే బతుకమ్మ అని అన్నారు

## ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి.



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, సెప్టెంబర్ 30(అక్షర రేఖా న్యూస్):** మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలం శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని మెదక్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోగుల్ షెడ్డులో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వనదుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు చాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ .. అమ్మవారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.వీరి వెంట ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్లు బాలా గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు జగన్, నాయకులు గంగ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, సంజీవ రెడ్డి ,సాయి వర్ధన్ గౌడ్, సామెల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో చండీ హొమం



**రైకల్ మండలం సింగారావుపేట గ్రామం సెప్టెంబర్ 30.అక్షర రేఖ న్యూస్** రాయికల్ మండలం, సింగర్రావుపేట్ గ్రామం రాయికల్ మండలం సింగరావుపేట గ్రామంలో శ్రీ నవదుర్గ సేవా సమితి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున దుర్గాదేవి నవరాత్రోత్సవాలలో భాగంగా అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. మహా చండీ హొమం నిర్వహించడం జరిగింది ఇందులో పెద్ద ఎత్తున మహిళలు మరియు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు

## వృద్ధ మహిళ ఇంట్లో భారీ చోరీ

**సూర్యాపేట** : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ కాలనీలో దారుణమైన చోరీ జరిగింది. ఓ వృద్ధ మహిళ ఇంట్లో నుంచి సుమారు 40 తులాల విలువైన బంగారు బిస్కెట్లు సహా రూ. 8 లక్షల నగదు మాయమయ్యాయి . ఒంటరిగా ఉన్న మహిళను లక్ష్యంగా చేసుకుని ఈ చోరీ జరగడం స్థానికంగా కలకలం రేపింది . కుటుంబ సభ్యులు ఈ చోరీ వెనుక ఇంటిలో వృద్ధురాలి దగ్గర కేర్ టేకర్గా పనిచేస్తున్న మహిళపైనే తీవ్ర అనుమానం వ్యక్తం చేస్తున్నారు . గత మూడు నెలలుగా వృద్ధురాలి వద్ద కేర్ టేకర్గా పనిచేస్తున్న కరీమా బేగం అనే మహిళపైనే ప్రధానంగా అనుమానాలు ఉన్నా యని ఫిర్యాదు చేయడంతో సమాచారం అందుకున్న సూర్యాపేట పట్టణ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు . అనుమానితురాలైన కరీమా బేగంను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు . ఈ భారీ చోరీకి సంబంధించి క్లూస్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు ఇంట్లోనూ, పరిసర ప్రాంతాల్లోనూ ఆధారాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు .

## స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల :** అన్ని రాజకీయ వర్గాల ప్రతినిధులు ఎన్నికల నియమావాళి తూ.చ తప్పకుండ పాటించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు.మంగళవారం కలెక్టరేట్ లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ వ్రాతలు, గోడ పత్రికలు, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించవలసిందిగా ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు.ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని సమావేశాలు, గోడ వ్రాతలు, గోడ పత్రికలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు.అదేవిధంగా రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుందని తెలిపారు.


## అధికారుల నిర్లక్షానికి బలైన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు

స్పందించిన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్

**బాదితుడు నరసింహా కుటుంబానికి కు రూ.5 లక్షల ఆర్థిక సహాయం**

**హైదరాబాద్ :** అధికారుల నిర్లక్షానికి అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు నరసింహ బలైనపోయారు.దీనిని అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. స్పందించిన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ బాదితుడు నరసింహ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు.తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ కు చెందిన నరసింహ (37 ) ఇటీవల ప్రభుత్వ నిర్ణయాల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాలు కోల్పోయారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ యొక్క కమిషనర్ మరియు డైరెక్టర్(అఆఓం)సర్కులర్ వలన (ప్రస్తుతం ఉన్న హోర్డింగ్స్ పై

# పల్లెల్లో సందడి




-మొదటిపేజీ తరువాయి

మండల పరిషత్ ఎన్నికలు ముందుగా రాజకీయ పార్టీల గుర్తులపై రెండు దశల్లో జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు జరగనుండడంతో.. ఆయా సీట్లలో పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తదితర పార్టీల నేతలు, కార్యకర్తలు టికెట్ల కోసం తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆయా స్థానాలకు ముందుగానే రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆ మేరకు ఓటర్లకు చేరవయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు.
పోటీకి ఎంపిక చేసుకున్న స్థానాల్లో ప్రజలను కలుసుకోవడం, పలానా స్థానం నుంచి పోటీ చేస్తున్నట్టుగా వారికి తెలిసేలా ప్రాథమిక ప్రచార నిర్వహణపై దృష్టి పెడుతున్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ టికెట్ల విషయంలో ముందుగా రాజకీయ పార్టీల జిల్లా స్థాయి నాయకత్వాలను ఒప్పించే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.
ఎన్నికలకు ఎంత మొత్తం ఖర్చు పెట్టాల్సి వస్తుందోనని అంచనాలు వేసుకుంటున్నారు. ఎలాగైనా టికెట్ సాధించి రాజకీయంగా ఎదగాలనే తమ కలను సాకారం చేసుకోవాలని భావిస్తున్నారు. ఇలావుండగా సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో దీని అమలుపై అధికారులు దృష్టి కేంద్రీకరించారు.

**రెండు స్థానాలకూ పోటీ చేయొచ్చు!**

ఒక అభ్యర్థి జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలు రెండింటికీ ఏకకాలంలో పోటీ చేయొచ్చని రాష్ట్ర ఎన్నికల కమిషన్ వర్గాలను బట్టి తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజాపరిషత్ ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదై ఉండాలి. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే వరకే మండల, జిల్లా పరిషత్ ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులకు అవకాశం ఉంటుంది. నోటిఫికేషన్ జారీ అయ్యాక ఎలాంటి అవకాశం ఉండదు. జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసే వారు ఆ జిల్లాలోని గ్రామీణ ఓటరుగా నమోదై ఉండాలి. జిల్లా ఓటరుకు జిల్లాలోని ఏ జెడ్పీటీసీ స్థానం నుంచి అయినా పోటీ చేసేందుకు అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీచేసే వారు సంబంధిత మండలం ఓటరై ఉండాలి. ఆ ఓటరు ఆ మండలంలోని ఏ ఎంపీటీసీ స్థానం నుంచైనా పోటీ చేసేందుకు (రిజర్వేషన్ స్థానం వర్తింపును బట్టి) అవకాశం ఉంటుంది.

**21 ఏళ్లు పూర్తై ఉండాలి**

నామినేషన్ల పరిశీలన తేదీ నాటికి అభ్యర్థి 21 ఏళ్ల వయసు పూర్తిచేసుకుని ఉండాలి ఎస్టీలకు రిజర్వ్ చేసిన స్థానాల్లో పోటీ చేయాలంటే.. తెలంగాణకు సంబంధించి షెడ్యూల్డ్ తెగలుగా ప్రకటించిన ఏదేని ఒక కులం, తెగకు (కమ్యూనిటీకి) చెందినవారై ఉండాలి. ఎస్టీలు ఏ వర్గానికి రిజర్వ్ కాని సీటు (జనరల్)కు కూడా పోటీ చేయొచ్చు.
ఎస్సీలు, బీసీలకు రిజర్వ్ చేసిన స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన షెడ్యూల్డ్ కులాలు లేదా వెనుకబడిన తరగతులుగా ప్రకటించిన ఏదైనా సామాజిక వర్గానికి చెందినవారై ఉండాలి. ఈ వర్గాల వారు కూడా ఏ విధంగానూ రిజర్వ్ కాని స్థానాలకు పోటీ చేయొచ్చు.
మహిళలకు రిజర్వ్ చేసిన సీట్లలో వారే పోటీ చేయాలి. జనరల్ కేటగిరీ సీటుకు కూడా మహిళలు పోటీ పడొచ్చు.

**శిక్ష పడితే అనర్హులు**

క్రిమినల్ కోర్టు ద్వారా శిక్ష పడితే జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానానికి పోటీ చేసేందుకు అనర్హులు. శిక్ష ముగిసిన తేదీనుంచి ఐదేళ్ల పాటు అనర్హత వర్తిస్తుంది.
1955 పౌరహక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం శిక్ష పడినవారు కూడా అనర్హులు.
2018 తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని 22, 23, 24 సెక్షన్ల ప్రకారం అనర్హులై ఉండకూడదు.
మతస్థిమితం లేనివారు, చెవిటి లేదా మూగవారు అనర్హులు
దివాలా తీసిన లేదా దివాలా నుంచి వెలుపలికి రాని వ్యక్తిగా కోర్టు నిర్ణయించినవారు లేదా అందుకు (ఇన్‌సాల్‌వెన్సీ) దరఖాస్తు చేసుకున్న వారు అనర్హులు.
మండల, జిల్లా పరిషత్ లేదా ఏదైనా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వాల ద్వారా చేపట్టిన ఏదైనా పనికి సంబంధించిన కాంట్రాక్ట్ పొందినవారు, అందులో భాగస్వామ్యం ఉన్నవారు అనర్హులు.
ఏదైనా పారితోషికం పొందుతూ గ్రామ పంచాయతీ తరఫున లేదా దానికి వ్యతిరేకంగా లీగల్ ప్రాక్టీషనర్‌గా పనిచేస్తున్న వారు అనర్హులు.
1973 నేర శిక్షా స్మృతి ప్రకారం మేజిస్ట్రేట్‌గా ఆ గ్రామంలోని ఏదైనా ప్రాంతంపై అధికార పరిధి కలిగి ఉన్నవారు అనర్హులు.
ప్రస్తుతం లేదా గత ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీకి బకాయి పడి, ఆ బకాయి చెల్లించాలని బిల్లు/నోటీస్ ద్వారా తెలియజేసినా నిర్ణీత గడువులోగా బకాయిలు చెల్లించని వారు అనర్హులు.
గ్రామ సహాయకునిగా (వీఆర్ఓ)గా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారి లేదా ఉద్యోగిగా కానీ లేదా స్థానిక సంస్థల్లో, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందుతున్న ఏదైనా సంస్థల్లో ఉద్యోగిగా ఉన్నవారు అనర్హులు. పార్లమెంట్ లేదా అసెంబ్లీ ద్వారా చట్టబద్ధత పొందిన ఏదైనా సంస్థలో కార్యవర్గ సభ్యుడిగా ఉండకూడదు. అవినీతికి పాల్పడినందుకు కేంద్రం లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు నుంచి తొలగింపబడిన వారు తొలగించిన తేదీ నుంచి అయిదేళ్ల వరకు పోటీకి అనర్హులు.
గతంలో జరిగిన గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నికల ఖర్చు వివరాలను సమర్పిచనందుకు, సరైన పద్ధతిలో సమర్పించనందుకు ఎన్నికల సంఘం ద్వారా అనర్హులుగా ప్రకటించినవారు పోటీకి అనర్హులు.

**బ్యాంకు ఖాతా తెరవాల్సిందే..**

ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు వీలుగా ఎన్నికల్లో చేసే ఖర్చు వివరాల నిమిత్తం ప్రతీ అభ్యర్థి ప్రత్యేకంగా ఏదో ఒక జాతీయ బ్యాంకులో ఖాతా తెరవాలి. అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడానికి కనీసం ఒకరోజు ముందుగా ఈ ఖాతా తెరిచి ఉండాలి. నామినేషన్ దాఖలు సమయంలో సంబంధిత రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా ఈ బ్యాంక్ ఖాతా వివరాలు తెలియజేయాలి. ఆ ఖాతానుంచే అభ్యర్థి తన మొత్తం ఎన్నికల వ్యయాన్ని ఖర్చు చేయాలి. అభ్యర్థి తన సొంత నిధులతో పాటు ఎన్నికల కోసం ఇతరుల నుంచి వచ్చే నిధులను కూడా ఈ ఖాతాలోనే జమ చేసి ఖర్చు చేయాల్సి ఉంటుంది. తమ రోజువారీ ప్రచార ఖర్చుకు సంబంధించిన లెక్కలు చూపించాలి. అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాలను పర్యవేక్షించే బాధ్యతను ఎంపీడీఓలకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) అప్పగించింది.

## 5వ తేదీ నాటికి అభ్యర్థుల పేర్లు పంపండి

-మొదటిపేజీ తరువాయి

మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. రేవంత్ మాట్లాడుతూ అన్ని రకాలుగా పరిశీలించి గెలిచే అవకాశాలున్న అభ్యర్థులను 6, 7 తేదీల్లో పీసీసీ ఎంపిక చేస్తుందని వివరించారు. ఎక్కడా చిన్న పొరపాటు కూడా చేయవద్దని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మంత్రులకు సీఎం సూచించినట్లు సమాచారం. ఇప్పటి నుంచే ప్రచారంపై నేతలంతా దృష్టిపెట్టాలని ఆయన చెప్పినట్లు నేతలు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్‌రెడ్డి సూచించారని పార్టీవర్గాలు వెల్లడించాయి.

**ఏకాభిప్రాయంతో అభ్యర్థుల ఎంపిక: మహేశ్‌కుమార్‌గౌడ్**

బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు, జీఓ జారీతో వెనుకబడిన వర్గాలకు జరిగే మేలు గురించి చెప్పాలని నిర్ణయించినట్లు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. అన్ని జడ్పీటీసీ స్థానాలకు జిల్లా ముఖ్యనేతలు ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఎంపిక చేయాలని, ఎక్కడైనా భిన్నాభిప్రాయాలు తలెత్తితే పీసీసీ తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన వివరించారు. అభ్యర్థుల ఎంపిక మొదలుకుని ప్రచారం, గెలుపు వరకు అందరూ సమష్టిగా పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎంపీటీసీ స్థానాలకు ఎక్కడికక్కడ జిల్లా నేతలే అభ్యర్థులను ఎంపిక చేయాలని, ఎక్కడైనా పోటీ అధికంగా ఉంటే పీసీసీ దృష్టికి తేవాలని సమావేశంలో నిర్ణయించినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. నామినేషన్ల స్వీకరణ ప్రారంభమయ్యేలోగా అభ్యర్థుల ఎంపిక పూర్తి చేయాలని పార్టీ యోచిస్తోంది.

## వంద శాతం పంటల సాగు

ఈ వానాకాలంలో పంటల సాగు వంద శాతం పూర్తయింది. రాష్ట్రంలో సాధారణ సాగు విస్తీర్ణం 1,32,44,305 ఎకరాలు కాగా... ఇప్పటివరకు 1,33,09,765 ఎకరాల్లో పంటలు సాగుచేసినట్లు వ్యవసాయశాఖ నివేదికలో వెల్లడించింది. సుమారు 133.10 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగుచేయటం ద్వారా సాధారణం కంటే 0.5 శాతం విస్తీర్ణం ఈసారి పెరిగింది. ప్రధాన పంటలైన వరి 67.31 లక్షల ఎకరాల్లో, పత్తి 45.95 లక్షల ఎకరాల్లో, మొక్కజొన్న 6.45 లక్షలు, సోయాబీన్ 3.62 లక్షల ఎకరాల్లో సాగుచేశారు. మిగిలిన విస్తీర్ణంలో పప్పు ధాన్యాలు, నూనె గింజ లు, ఇతర పంటలు సాగుచేశారు. నిరుడు ఖరీఫ్‌లో 129 లక్షల ఎకరాల్లో మాత్రమే రైతులు పంటలు సాగుచేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇక ఖరీఫ్ కొనుగోళ్ల సీజన్ అక్టోబరు 1 నుంచి ప్రారంభమవుతుంది. కేంద్ర ప్రభుత్వం ధాన్యం సేకరణ కూడా దేశవ్యాప్తంగా అక్టోబరు నుంచే శ్రీకారం చుడుతుంది. ధాన్యం సేకరించే ఎఫ్‌సీఐ అయినా, పత్తి కొనుగోళ్లు చేసే సీసీఐ అయినా... రాష్ట్రంలో వరి, పత్తి కాకుండా మొక్క జొన్న, జొన్న, సోయాబీన్ లాంటి ఇతర పంటలను కొనుగోలుచేసే మార్క్‌ఫెడ్ కూడా అక్టోబరు నుంచి ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ప్రారంభిస్తాయి. అయితే నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లో ముందస్తుగా ధాన్యం వస్తే... కొనుగోలు కేంద్రాలు తెరవాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు వెళ్లాయి. ధాన్యం సేకరణకు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తోంది. అయితే, పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఇంకా స్పష్టత రాలేదు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ప్రారంభం అవుతున్నా.. ఎప్పుడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామనే విషయాన్ని సీసీఐ వెల్లడించలేదు. జాబ్ వర్క్ కోసం సీసీఐ పిలిచిన టెండర్లలో కూడా జిన్నింగ్, ప్రెస్సింగ్ మిల్లర్లు పాల్గొనలేదు. ఈ అంశంపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తాజాగా దృష్టిసారించారు. పత్తి కొనుగోళ్లపై కొద్దిరోజుల్లో స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి.

## పర్సంటేజీల దెబ్బకు కాంట్రాక్టర్లు పరార్!

సిద్దిపేట

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్‌లకు భయపడి టెండర్లు వేసేందుకు కాంట్రాక్టర్లు భయపడుతున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. పైసలు లేవంటూనే మల్లన్నసాగర్ నుంచి మూసీకి నీళ్ల తరలించేందుకు రూ. 7 వేల కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఢిల్లీకి మూటలు కట్టేందుకు, కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు తీసుకునేందుకు, బీహార్ ఎన్నికలకు పంపేందుకు ఉన్న పైసలు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేసేందుకు లేవా? అని ప్రశ్నించారు. మంగళవారం సిద్దిపేటలో కాంగ్రెస్ బాకీ కార్డులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేయాలని పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి ఊరూరా బెల్టుషాపులు, మైక్రో బ్రూవరీలు పెట్టి రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని మండిపడ్డారు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు, ప్రతి మహిళకు రూ. 55 వేలు బాకీ పడినట్టు చెప్పా రు. కాంగ్రెస్ పార్టీ మోసాలపై ప్రతి ఇంట్లోనూ చర్చ జరగాలని పేర్కొన్నారు. రైతుబంధు కింద తాము రూ 15 వేలు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి పోయిన వానకాలం మొత్తానికే ఎగ్గొట్టారని, యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చి మిగతా వారికి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12వేలు ఇచ్చారని పేర్కొన్నారు. కౌలు రైతుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో సీలింగ్ ఉందని, 54ఎకరాల కంటే ఎవరికీ ఎక్కువ భూమి లేదని వివరించారు. 25 ఎకరాలు ఉన్నవారు మూడు శాతం మాత్రమేనని పేర్కొన్నారు. రూ. 4 వేల పెన్షన్ ఈ రోజుకూ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

**రేవంత్‌రెడ్డివి గజనీకాంత్ మాటలు**

రేవంత్‌రెడ్డివి గజనీకాంత్ మాటలని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. గాంధీల పేరు చెప్పి బాండ్ పేపర్ రాసిచ్చి ఇంటింటికీ పంచారని, వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారెంటీలు 700 రోజులైనా ఒక్క హామీ నెరవేర్చలేదని మండిపడ్డారు. అందుకే ఈ బాకీకార్డు విడుదల చేస్తున్నట్టు తెలిపారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్తున్నారని, ఎవరైనా అయ్యారా? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి కింద ఇస్తామన్న రూ. 2,500, తులం బంగారం ఏమైందని నిలదీశారు.

**భరోసా కార్డులు ఒక్కరికైనా ఇచ్చారా?**

విద్యార్థులకు ఇస్తామన్న రూ. 5లక్షల భరోసా కార్డు ఒక్కరికైనా ఇచ్చారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రెండు లక్షల ఉద్యోగాలు అన్నారని, కనీసం 5 వేల ఉద్యోగాలైనా ఇచ్చావా? అని రేవంత్‌రెడ్డిని నిలదీశారు. నిరుద్యోగ భృతి కింద రూ. 4 వేలు ఇస్తామని హుస్నాబాద్‌లో ప్రియాంకగాంధీ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. మార్పుమార్పు అని నమ్మించి ఏమార్చి రేవంత్‌రెడ్డి ప్రజల గొంతు కోశారని విమర్శించారు. 9 ఏండ్లలో కేసీఆర్ రూ. 20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించారని, దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. కండ్లుండీ చూడలేని కబోదులు కాంగ్రెస్ పార్టీ నాయకులని మండిపడ్డారు.

**బ్రేక్‌ఫాస్ట్ బంద్ పెట్టిందెవరు?**

తమిళనాడు ప్రభుత్వం విద్యార్థులకు పొద్దున్నే టిఫిన్ పెడుతున్నదని రేవంత్‌రెడ్డి పొగిడారని, మరి కేసీఆర్ ప్రారంభించిన బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అధికారంలోకి వచ్చాక బంద్‌పెట్టింది ఎవరని హరీశ్‌రావు ప్రశ్నించారు. గ్రీన్ చానల్‌పెట్టి హాస్టళ్లకి నిధులు విడుదల చేస్తానన్నారని, కానీ కనీసం తిండిపెట్టే పరిస్థితే లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఫ్యూచర్ సిటీకి ఆరు లేన్ల రోడ్డ వేస్తారట కానీ, ఉన్న రోడ్లను మాత్రం పట్టించుకోవడం లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. సమావేశంలో సిద్దిపేట నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ ఆచార్య!



హైదరాబాద్

గత దశాబ్ద కాలంగా విద్యార్థుల పంథా మారుతోంది. విద్యాబుద్ధులు నేర్పే గురువు స్థానాన్ని ఆన్‌లైన్ యాప్‌లతో భర్తీ చేసుకుంటున్నారు. కాలేజీ స్థాయిలో పాఠాలు వినడమూ కష్టమవుతోంది. ముఖ్యంగా కోవిడ్ తర్వాత పిల్లలు ఆన్‌లైన్ పాఠాలకు అలవాటు పడ్డారు. అకడమిక్ పాఠమైనా, మరో ఇతర అంశమైనా సెర్చ్ ఇంజిన్‌కే ప్రాధాన్యమిస్తున్నారు. పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకూ ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే యాప్‌లు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. విస్తృతమైన సమాచారం (కంటెంట్)తో ఇవి విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. విద్యార్థులు ఐఐటీ ముంబై, మద్రాస్ సంస్థలు ఇటీవల జరిపిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. కాలేజీలో మాస్టార్ పేరు తెలియని వాళ్ళు కూడా, ఆన్‌లైన్ యాప్‌ల పేర్లు ఇట్టే చెప్పేస్తున్నారనేది పరిశోధన సారాంశం. పాఠశాల విద్యలో నూటికి 68 మంది, ఉన్నత విద్యలో 83 మంది ఆన్‌లైన్ ద్వారా నేర్చుకోవడానికే మొగ్గుచూపుతున్నారు. మ్యాథ్స్‌లో మూ ల్యాంకనలకు, ఫిజిక్స్‌లో మ్యాగ్నటిక్ డైమెన్షన్స్, కెమిస్ట్రీలో కెమికల్ రియాక్షన్స్, బోటనీలో బయలాజికల్ క్లాసిఫికేషన్‌కు ఆన్‌లైన్ శోధనే బెస్ట్ అంటున్నారు. అధ్యాపకుడు చెప్పే దానికన్నా మెరుగైన సబ్జెక్ట్ నాలెడ్జ్ అందుతోందని చెబుతున్నారు.

**ఆన్‌లైన్‌తో దీర్ఘకాలిక జ్ఞాపకశక్తి**

మెదడులో ముఖ్య భాగం న్యూరాన్ వ్యవస్థ. జ్ఞాపక శక్తికి ఇది కీలకం. ఈ వ్యవస్థ ఇప్పుడు ఆన్‌లైన్ చదువుకు అలవాటు పడుతోందని పరిశోధనల్లో తేలింది. ఆన్‌లైన్‌లో చదవడం వల్ల హిప్పో కాంపస్ (జ్ఞా పకశక్తిని నిల్వ చేయడం)కు సంబంధించి మెరుగైన ఫలితాలు ఇస్తోందని కెనడా యూనివర్సిటీ శాస్త్రవేత్త జాన్ విలియం ఇటీవల వెల్లడించారు. స్కూల్ లేదా కాలేజీలో చదివిన విషయం మెదడులో తాత్కాలిక జ్ఞాపక శక్తిగా ఉంటోందని, ఆన్‌లైన్ ద్వారా చదివేటప్పుడు మెదడులోని న్యూరాన్ వ్యవస్థ తేలికగా దీన్ని దీర్ఘకాలిక జ్ఞాపక శక్తిగా మారుస్తోందని ఆయన పరిశోధనలో తేలింది. క్లాస్ రూంలో పాఠం వినేప్పుడు సిగ్నల్ వ్యవస్థ అయిన మెదడు రసాయన చర్య కారణంగా కొంత ఒత్తిడి గురవుతోందని, అయితే ఆన్‌లైన్‌లో ఏకాగ్రత వల్ల సున్నితంగా మెదడు పొరల్లోకి విషయం చేరుతోందని గత ఏడాది ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిశోధనల్లో తేలింది. ఈ నేపథ్యంలోనే విద్యార్థులు క్లాస్ రూం బోధన కన్నా, ఆన్‌లైన్ చదువు తేలికగా ఉందని భావిస్తున్నారు. అయితే, సబ్జెక్టుకు సంబంధించి వచ్చే సందేహాలు ఆన్‌లైన్‌లో నివృత్తి చేసుకునే క్రమంలో కొంత గందరగోళానికి గురవుతున్నారు. చాట్ జీపీటీ, ఇతర బ్రౌజర్లు విభిన్న సమాచారాన్ని అందిస్తుండటమే ఇందుకు కారణం.

**ఈ%-%పాఠాలు.. ఎన్నో యాప్‌లు**

**ఈ%-%పాఠశాల:**

ఎన్‌సీఈఆర్‌టీ, సీఐఈటీ ఆధ్వర్యంలో నడిచే ఈ%-%పాఠశాల పాఠ్యపుస్తకాలు, ఆడియో, వీడియో, ఇతర విద్యా వనరులను అందిస్తోంది.

డౌట్‌నట్ :

గణితం, అణుశాస్త్రానికి సంబంధించిన సందేహాలను ఇది దృశ్యరూపాల్లో ఆప్‌లోడ్ చేసి అందిస్తోంది. ఈ యాప్ ద్వారా వీడియోలతో కూడిన అర్థవంతమైన సమాధానాలు పొందే వీలుంది.

**అన్‌అకాడమీ:**

జేఈఈ, నీట్, యూపీఎస్సీ, ఎస్సెస్సీ వంటి పోటీ పరీక్షలకు ఉద్దేశించి దీన్ని రూపొందించారు. ప్రశ్నలకు సమాధానాలు, ఆన్‌లైన్ పరీక్ష విధానం, నిష్ణాతులైన అధ్యాపకుల లెక్చర్స్ ఇందులో ఉంటున్నాయి. ఎక్కువ మంది విద్యార్థులు దీన్ని అనుసరిస్తున్నారు. నీట్, జేఈఈ కోసం అమెజాన్ అకాడమీ కూడా పనిచేస్తోంది. ఇక యూనివర్సల్ బోధన పద్ధతులతో ఖాన్ అకాడమీ ప్రాక్టికల్ విద్య బోధనతో ఆన్‌లైన్ రంగంలో విద్యార్థులను ఆకర్షిస్తోంది. స్థానిక భాషల్లో ప్రోగ్రామింగ్ చేసిన గువీ, టెక్ డేటా సైన్స్ నైపుణ్యాలతో ఎడ్యురేకా వంటి యాప్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి

**ఆన్‌లైన్ బోధనకే పరిమితం కాకూడదు**

కాలానుగుణంగా వస్తున్న మార్పులతో ఆన్‌లైన్ విద్యా విధానం అనివార్యమైంది. అదనపు స్కిల్స్, సమాచారం కోసం ఆన్‌లైన్‌కు వెళ్ళడం మంచిదే. కానీ ఆన్‌లైన్ బోధనకే పరిమితం కావడం సరైన విధానం కాదు. దీనివల్ల క్లాస్ రూం కనెక్టివిటీ పోతుంది. అందువల్ల అంతర్జాతీయ టెక్నాలజీని అందిపుచ్చుకోవడంతో పాటు, సంప్రదాయ అకడమిక్ బోధన పద్ధతులపైనా దృష్టి పెట్టాలి.

## మనమే రూటు మారుద్దాం!




న్యూఢిల్లీ

అనుకున్నదే అవుతోంది. భారత్‌ను బెదిరించడానికో.. లేక నిజంగానే అమెరికాను మళ్లీ గొప్పదేశంగా నిలపడానికో.. అమెరికన్లకే ఎక్కువగా ఉద్యోగాలు రావాలనే ఉద్దేశంతోనో.. హెచ్-1బీ వీసా దరఖాస్తు ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ తీసుకున్న నిర్ణయం బెడిసికొడుతున్నట్టు కనిపిస్తోంది! ఎందుకంటే.. వ్యాపారాలకు సెంటిమెంట్లు కాదు.. లాభాలే ముఖ్యం. ఈ క్రమంలోనే.. చాలావ రకూ అమెరికా కంపెనీలు ఈ అడ్డంకిని అధిగమించేందుకు దారులు వెతుకుతున్నాయి. 'ట్రంప్ ఇక్కడికి ఉద్యోగుల్ని రానివ్వకపోతే.. మనమే ఉద్యోగులు ఎక్కువగా దొరికే చోటుకు వెళ్దాం' అనుకుంటున్నాయి. అందులో భాగంగా.. భారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీల) నుంచి (ఆఫ్‌షోర్) కార్యకలాపాలను క్రమంగా పెంచుతున్నాయి. గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీసీసీల్లో సగానికిపైగా.. అంటే 1700 జీసీసీలు ఒక్క భారతదేశంలోనే ఉన్నాయి. ఐటీ, కృత్రిమ మేధ నుంచి ఔషధాలు, టీకాల అభివృద్ధి దాకా ఎన్నో రంగాలకు చెందిన అంతర్జాతీయ దిగ్గజ సంస్థల గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు మనదేశంలో ఉన్నాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబై, పుణె, గుర్గావ్ వంటి నగరాలు ఈ జీసీసీలకు కేంద్రాలుగా ఉన్నాయి. గూగు ల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, గోల్డ్‌మ్యాన్ శాక్స్, జేపీమోర్గాన్, షెల్, జీసీ, సీమన్స్, బోష్ వంటి దిగ్గజ సంస్థలు మనదేశంలో పెద్ద ఎత్తున జీసీసీలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. అమెజాన్‌కైతే ప్రపంచంలోనే అతిపెద్ద జీసీసీ మనదేశంలోనే (అమెజాన్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్) ఉంది. జీసీసీలంటే కేవలం ఔట్‌సోర్సింగ్ కేంద్రాలు కావు. ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ నుంచి అత్యంత అధునాతన పరిశోధనల దాకా అన్ని కార్యకలాపాలూ జరుగుతాయి. ఒక్కమాటలో చెప్పాలంటే.. అంతర్జాతీయంగా తమ కార్యకలాపాలను నిరంతరాయంగా నిర్వహించుకోవడానికి కంపెనీలు ఏర్పాటు చేసుకునే వ్యవస్థలివి. బెంగళూరులో అత్యధికంగా ఐటీ జీసీసీలు ఉండగా.. హైదరాబాద్‌లో టెక్నాలజీ, డేటా, ఏఐ కంపెనీలకు సంబంధించిన జీసీసీలున్నాయి. అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు కలిగిన సిబ్బంది దొరకడం భారత్‌లో సులువు కాబట్టే కంపెనీలు వాటిని ఇక్కడ ఏర్పాటుచేస్తున్నాయి. ట్రంప్ నిర్ణయాల నేపథ్యంలో.. ఇప్పుడా కంపెనీలన్నీ తమ కార్యకలాపాలను ఈ జీసీసీల ద్వారా మరింత విస్తరించుకునే ప్రణాళికల్లో ఉన్నాయని డెలాయిట్ ఇండియాకు చెందిన రోహన్ లోబో తెలిపారు. నిజానికి ట్రంప్ హెచ్1బీ వీసా ఫీజుల పెంపు నిర్ణయంతో సంబంధం లేకుండానే భారత్‌లోని జీసీసీల సంఖ్య భారీగా పెరుగుతుందనే అంచనాలు ఉన్నాయని.. 2030 నాటికి ప్రపంచంలోని 2200 కంపెనీల జీసీసీలు ఇండియాలో ఏర్పాటవుతాయని, జీసీసీ మార్కెట్ విలువ 10 వేలకోట్ల డాలర్లకు (దాదాపు రూ.9 లక్షల కోట్లకు) చేరుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో అది ఇంకా జోరందుకునే అవకాశం ఉందని వారు విశ్లేషిస్తున్నారు.

## కాంగ్రెస్ పాలనలో కమీషన్లు డబుల్

బెంగళూరు

కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు పిండడంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీని మించిపోయింది. గతంలో కర్ణాటకలో అధికారంలో ఉన్న బీజేపీ 40 శాతం కమీషన్లు వసూలు చేస్తోందంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసిన కాంట్రాక్టర్లు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు క్లియర్ చేసేందుకు అంతకు రెట్టింపు కమీషన్లు పిండుతోందని ఆరోపించారు. కర్ణాటక రాష్ట్ర కాంట్రాక్టర్ల సంఘం(కేఎస్‌సీఏ) చేసిన తాజా ఆరోపణలు రాష్ట్రంలో రాజకీయ దుమారానికి దారితీశాయి. దీన్ని అవకాశంగా తీసుకున్న ప్రతిపక్ష బీజేపీ రాష్ట్రంలోని సిద్ధరామయ్య ప్రభుత్వాన్ని ఏటీఎం సర్కార్‌గా అభివర్ణించింది.
2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని బీజేపీ సర్కార్ అవినీతిని ప్రధాన నినాదంగా చేసుకున్న కాంగ్రెస్ లబ్ధిపొంది అధికారాన్ని చేజిక్కించుకుంది. కాంట్రాక్టర్ల బిల్లులు క్లియర్ చేసేందుకు అప్పట్లో బీజేపీ సర్కార్ 40 శాతం కమీషన్లు తీసుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 80 శాతం కమీషన్లు తీసుకుంటోందని కేఎస్‌సీఏ ఆరోపించింది. పెండింగ్ బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ కాంట్రాక్టర్ల సంఘం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఓ లేఖ కూడా రాసింది.

**ముడుపులు చెల్లిస్తేనే బిల్లుల చెల్లింపులు..**

కాంగ్రెస్ పాలనలో అవినీతి పరాకాష్ఠకు చేరుకుందని ఇటీవల సిద్ధరామయ్యకు రాసిన లేఖలో కేఎస్‌సీఏ ఆరోపించింది. బీజేపీ పాలనతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వంలోని కనీసం 8 శాఖలలో కమీషన్లు రెట్టింపు అయ్యాయని సంఘం అధ్యక్షుడు ఆర్ మంజునాథ్, ప్రధాన కార్యదర్శి జీఎం రవీంద్ర సంతకాలతో కూడిన లేఖ పేర్కొంది. మా పార్టీ అధికారంలోకి వస్తే బిల్లులు క్లియర్ చేసేందుకు కమీషన్లు కోరబోమని ప్రతిపక్ష నాయకుడిగా అప్పట్లో మీరు(సిద్ధరామయ్య) చెప్పారు. అయితే 8 శాఖలలో కమీషన్లు రెట్టింపు అయ్యాయని తెలియచేసేందుకు చింతిస్తున్నాము అని కేఎస్‌సీఏ తన లేఖలో ఆరోపించింది. ముడుపులు చెల్లించిన బిల్లులనే ప్రభుత్వం ఆమోదిస్తోందని కూడా వారు తమ లేఖలో ఆరోపించారు.

## కక్ష సాధించాలనుకుంటే.. నన్ను ఏమైనా చేయండి

చెన్నై

తమిళనాడులోని కరూర్‌లో 41 మంది మృతి కారణమైన తొక్కిసలాట దుర్ఘటనపై 'తమిళగ వెట్రి కళగం(టీవీకే)' అధినేత విజయ్ ఎట్టకేలకు స్పందించారు. ఇలాంటి బాధాకరమైన స్థితిని తన జీవితంలో ఎన్నడూ చూసి ఎరుగనని, త్వరలోనే బాధితులను కలుసుకుంటానని చెప్పారు. కరూర్‌లో ఏం జరిగిందో ప్రజలు చూస్తూనే ఉన్నారని, త్వరలోనే అన్ని వాస్తవాలూ బయటకు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కక్ష సాధించాలనుకుంటే తనను ఏమైనా చేయాలని, కానీ తన అనుచరులను మాత్రం వదిలేయాలని ముఖ్యమంత్రి స్టాలిన్‌కు విజ్ఞప్తి చేశారు. తన రాజకీయ పయనం మరింత దృఢంగా, మరింత ధైర్యంగా కొనసాగుతుందని ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం 4 నిమిషాల 45 సెకండ్ల నిడివి కలిగిన వీడియో సందేశాన్ని విజయ్ విడుదల చేశారు. "అందరికీ నమస్కారం. నా జీవితంలో ఇలాంటి బాధాకరమైన స్థితి ని చూసి ఎరుగను. హృదయమంతా ఒకటే బాధ. నామీద పెట్టుకున్న అభిమానానికి, ఆప్యాయతకు ప్రజలకు ధన్యవాదాలు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని మాకిచ్చిన స్థలంలోనే ప్రచారం చేశాం. ఈ విషయంలో మేమెలాంటి తప్పూ చేయలేదు. అయినా జరగకూడనిది జరిగిపోయింది" అని విజయ్ పేర్కొన్నారు. కాగా, తన అభిమాన నటుడిపై విమర్శలు రావడంతో తట్టుకోలేని టీవీకే నేత, విల్లుపురం జిల్లా వీరపట్టు గ్రామానికి చెందిన అయ్యప్పన్(50) సోమవారం రాత్రి ఇంట్లో ఉరేసుకున్నారు.

# 68.5 లక్షల ఓటర్ల తొలగింపు

న్యూఢిల్లీ/పట్నా



వచ్చే నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) దాదాపు 68.5 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించింది. గత జూన్ 24న 7.89 కోట్ల మంది ఓటర్లుండగా, మంగళవారం ప్రకటించిన తుది జాబితాలో 7.42 కోట్ల మందే ఉన్నారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) తుది జాబితాలోనూ మరో 3.66 లక్షల మంది పేర్లను తొలగించడంతోపాటు కొత్తగా 21.53 లక్షల మందిని జత చేసింది. కేంద్రంలోని అధికార బీజేపీ ఆదేశాల మేరకే బిహార్‌లో పౌరసత్వ తనిఖీ తరహాలో ఎస్ఐఆర్ నిర్వహిస్తోందని విపక్షాలు దుమ్మెత్తిపోశాయి. కానీ, ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. దీంతో పౌరసత్వ తనిఖీ తరహాలో ఎస్ఐఆర్‌ను ఈసీ నిర్వహిస్తోందని, దీనికి చట్టబద్ధత ఉందా? అని సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. కాగా, 3 నెలలు సాగిన ఎస్ఐఆర్ తర్వాత గత ఆగస్టు ఒకటో తేదీన ప్రకటించిన ఓటర్ల జాబితాలో 65 లక్షల మందిని తొలగించింది. మృతులు, శాశ్వతంగా ఇల్లు మారిన వారు, పలు చోట్ల పేర్లు నమోదు చేసుకున్న వారు, జాడ తెలియని వారి పేర్లను పోలింగ్ బూత్ స్థాయి అధికారుల నిర్ధారణతో తొలగించినట్లు ఈసీ పేర్కొంది. ఇక, ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ప్రకటించే అనుబంధ జాబితాతో తుది ఓటర్ల జాబితాలో స్వల్పంగా మార్పులు చేర్పులుండొచ్చునని ఈసీ వివరించింది. ఎస్ఐఆర్‌లో భాగంగా ఈసీ ఆదేశాల ప్రకారం 7.89 కోట్ల మంది ఓటర్ల జాబితాలో 2003 తర్వాత ఓటర్లుగా నమోదైన వారు పౌరసత్వంతోపాటు తమ అర్హతలను రుజువు చేసే పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టనున్నట్లు గత జూన్ 24న ప్రకటించిన ఈసీ.. తొలుత వచ్చే నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరిగే బిహార్‌లో ప్రారంభించింది. రెండు దశాబ్దాలుగా వార్షిక ఓటర్ల సవరణ మినహా తాజా ఓటర్ల జాబితాను రూపొందించేందుకే ఎస్ఐఆర్ చేపట్టామని గత జూన్ 24న ప్రకటించింది. దీనికి శరవేగంగా పట్టణీకరణ, తరచూ వలసలు, ఓటర్లుగా నమోదైన యువజనులు, మృతుల పేర్లు నివేదించకపోవడం, విదేశీ అక్రమ వలసదారుల పేర్ల నమోదు వంటి అంశాలు కారణాలని వివరించింది. ఈసీ ఆదేశాల ప్రకారం 1987 జూలై ఒకటో తేదీ నుంచి 2004 డిసెంబర్ రెండో తేదీ మధ్య జన్మించిన ఓటర్లు.. తమతోపాటు తల్లిదండ్రుల పత్రాలు సమర్పించాలి. ఈ నిబంధనలన్నీ 1955లోని పౌరసత్వ చట్టంలోనివే కావడం గమనార్హం. ఓటర్ల పౌరసత్వ తనిఖీకి ఈసీ చేపట్టిన ఎస్ఐఆర్ చట్టబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రాజ్యాంగంలోని 326వ అధికరణం ప్రకారం ప్రస్తుతం ఓటరుగా పేరు నమోదు చేసుకునేందుకు వినియోగిస్తున్న ఫామ్-6 ప్రకారం పౌరసత్వ ధ్రువీకరణ అవసరం లేదు.

**పట్నాలో పెరిగిన 1.63 లక్షల మంది ఓటర్లు**

బిహార్ రాష్ట్ర రాజధాని పట్నా జిల్లాలో కొత్తగా 1.63 లక్షల మంది ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. పట్నా జిల్లాలోని 14 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ఆగస్టు ఒకటో తేదీన ప్రకటించిన 48.15 లక్షల మంది ఓటర్లకు ఇది అదనం. జిల్లాలో 22.75 లక్షల మంది మహిళా ఓటర్లు ఉండగా, డిఘా సెగ్మెంట్‌లో అధికంగా 4.56 లక్షల మంది ఉన్నారు.

# గంటకో రైతు.. ఉరి కొయ్యకు!

-మొదటిపేజీ తరువాయి

నిత్యకృత్యమయ్యాయి. పసిమొగ్గలపై మృగాళ్ల దాడులు తీవ్రమయ్యాయి. మొత్తంగా దేశంలో నేరాలు-ఘోరాలు రాజ్యమేలుతున్నాయి.
జాతీయ నేర గణాంక బ్యూరో (ఎన్సీఆర్బీ-2023) విడుదల చేసిన తాజా గణాంకాలే దీనికి రుజువు. అంతేకాదు ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలు సామాన్యుల జీవితాలను కకావికలం చేస్తున్నాయి. ఇలా ముప్పేట దాడులతో ఒకవైపు పేద, మధ్యతరగతి ప్రజానీకం అల్లాడుతుంటే.. ప్రధాని మోదీ సహా అధికార పార్టీ నేతలందరూ ఓట్ల వేటలో బిజీగా ఉండటం సర్వత్రా విమర్శలకు తావిస్తున్నది.
జీవితానికి అన్నదాత రాజీనామా ప్రభుత్వం నుంచి ఆసరా లేకపోవడం.. అప్పుల బాధలు తాళలేక దేశంలో గంటకు ఓ రైతన్న ప్రాణాలు తీసుకొంటున్నట్టు ఎన్సీఆర్బీ తాజా గణాంకాలను బట్టి తెలుస్తున్నది. 2023లో వ్యవసాయ రంగంలో పనిచేసే 10,700 మంది రైతులు, రైతుకూలీలు ఆత్మహత్యకు పాల్పడ్డట్టు ఎన్సీఆర్బీ నివేదిక కుండబద్దలు కొట్టింది. రైతు ఆత్మహత్యల్లో 38.5 శాతం వాటాతో బీజేపీపాలిత మహారాష్ట్ర తొలి స్థానంలో ఉండగా, 22.5 శాతం వాటాతో కాంగ్రెస్ పాలిత కర్ణాటక రెండో స్థానంలో నిలిచింది. దేశంలో వివిధ కారణాలతో 2023 ఒక్క ఏడాదిలోనే 1,71,418 మంది ఆత్మహత్యకు పాల్పడ్డట్టు నివేదిక వెల్లడించింది. ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలు, నిరుద్యోగం తదితర సమస్యలతోనే దేశంలో ఆత్మహత్యలు పెరిగినట్టు నివేదికను బట్టి తెలుస్తున్నది.
మహిళలకు భద్రత ఏదీ?
ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు విహరిస్తారని అంటారు. అయితే, బీజేపీ పాలనలో దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. 2023 ఒక్క ఏడాదిలోనే దేశవ్యాప్తంగా 4,48,211 మంది మహిళలపై అఘాయిత్యాలు జరిగాయి. ఈ నేరాల్లో



బీజేపీపాలిత రాష్ట్రాలు టాప్-3 స్థానాల్లో ఉండటం గమనార్హం. 66,381 కేసులతో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉండగా, 47,101 కేసులతో మహారాష్ట్ర రెండో స్థానంలో, 45,450 కేసులతో రాజస్థాన్ మూడో స్థానంలో నిలిచింది.
మహిళలపై నేరాల్లో హత్యలు, లైంగిక దాడులు, లైంగిక వేధింపులు, కిడ్నాప్‌లు, గృహహింస, వరకట్న వేధింపులు తదితరాలు ప్రధానంగా ఉన్నాయి. ఇక చిన్నారులపై జరుగుతున్న నేరాలు కూడా అంతకంతకూ పెరుగుతున్నాయి. ఒక్క ఏడాదిలోనే 1,77,335 మంది పిల్లలపై దారుణాలు జరిగాయి. 2022తో పోలిస్తే ఈ నేరాలు 9.2 శాతం మేర పెరిగాయని నివేదిక వెల్లడించింది.

**దళితులపై దాష్టీకం**

2022తో పోలిస్తే 2023లో ఎస్టీలపై నేరాలు ఏకంగా 28.8 శాతం పెరిగాయి. 2022లో ఎస్టీలపై నేరాలు 10,064గా ఉండగా, ఆ మరుసటి ఏడాది 12,960కి పెరిగాయి. 2023లో మణిపూర్‌లో జరిగిన హింసాత్మక ఘటనలతో యావత్తు ప్రపంచం విస్మయానికి గురైంది. దీనికి నిదర్శనంగా 2023లో ఎస్టీలపై ఎక్కువ నేరాలు జరిగిన రాష్ట్రాల్లో 3,399 కేసులతో మణిపూర్ అగ్రస్థానంలో నిలిచింది. ఇక, 2023లో దేశవ్యాప్తంగా 27,721 హత్యలు జరిగాయి. 2023లో 86,420 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయి. 2022తో పోలిస్తే సైబర్ క్రైమ్ కేసులు 2023లో 31.2 శాతం పెరిగినట్టు తెలుస్తున్నది. ఇదిలాఉండగా 2023లో రోడ్డు ప్రమాదాల్లో 1.73 లక్షల మంది మరణించినట్టు నివేదిక వివరించింది. మొత్తంగా మోదీ ప్రభుత్వ హయాంలో నేరాలకు అడ్డాగా దేశం మారిందని, శాంతి-భద్రతలు, ప్రజా సంక్షేమం గాలిలో దీపంగా మారిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**రైతన్న ఉసురు ఇలా**

వ్యవసాయ రంగంలో ఆత్మహత్యలు-10,700
రైతులు-4,690
రైతు కూలీలు-6,010
బలవన్మరణం ఇలా..
ఏడాదికి 10,700
నెలకు 892
రోజుకు-30
గంటకు 1 (సగటున)
ఆత్మహత్యలు ఎక్కడ ఎలా..
మహారాష్ట్ర- 38.5%
కర్ణాటక- 22.5%
ఆంధ్రప్రదేశ్-8.6%
మధ్యప్రదేశ్- 7.2%
తమిళనాడు- 5.9%

**దేశంలో నేరాలూ-ఘోరాలు**

హత్యలు-27,721
కిడ్నాప్‌లు-1,13,564
మహిళలపై దారుణాలు-4,48,211
చిన్నారులపై నేరాలు-1,77,335
సైబర్ నేరాలు-86,420

మహిళలపై నేరాలు ఎక్కడ, ఎలా?
ఉత్తరప్రదేశ్-66,381
మహారాష్ట్ర-47,101
రాజస్థాన్-45,450
పశ్చిమ బెంగాల్-34,691
మధ్యప్రదేశ్-32,342
ఆత్మహత్యలు ఇలా..
మొత్తం ఆత్మహత్యలు 1,71,418
లక్ష కంటే తక్కువ ఆదాయం ఉన్న వారిలో ఆత్మహత్యలు- 1,13,416
ఆత్మహత్యల్లో టాప్-5 రాష్ట్రాలు
మహారాష్ట్ర-22,687
తమిళనాడు-19,483
మధ్యప్రదేశ్-15,662
కర్ణాటక-13,330
పశ్చిమ బెంగాల్-12,819
ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు
కుటుంబ సమస్యలు-31.9 శాతం
ఆరోగ్య సమస్యలు-19 శాతం
ఆల్కహాల్, డ్రగ్స్-7 శాతం
పెండ్లి సంబంధిత సమస్యలు-5.3 %
ప్రేమ వ్యవహారాలు-4.7 శాతం

**నిరుద్యోగుల సూసైడ్లు**

కేరళ-2,191
మహారాష్ట్ర-2,070
తమిళనాడు-1,601
ఉత్తరప్రదేశ్-1,295
నెత్తురోడిన రహదారులు
రోడ్డు ప్రమాదాలు 4,64,029
మృతులు 1,73,826
క్షతగాత్రులు 4,47,969
సాయంత్రం 6-9 గంటల మధ్య ప్రమాదాలు 95,984
మృతుల్లో ఎవరు ఎంతమంది
ద్విచక్రవాహనదారులు 79,533
పాదచారులు 27,586
కార్లు, జీపులు 24,776

**రోడ్డు ప్రమాదాలకు కారణాలు**


ఓవర్ స్పీడ్
ర్యాష్ డ్రైవింగ్
మలుపుజి
ఓవర్ టేకింగ్
ఏ నగరంలో ఎంతమంది మృతులు
ఢిల్లీ-1,457
బెంగళూరు-915
జైపూర్-848

## కరూర్ దుర్ఘటనపై అనుమానాలున్నాయి

చెన్నై



తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితులను పరిశీలించేందుకు ఎన్డీయే ఎంపీల కమిటీ మంగళవారం కరూర్ వచ్చింది. ప్రత్యక్ష సాక్షులతో మాట్లాడింది. రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం, భారీగా జనం రావడంతో దుర్ఘటన చోటుచేసుకున్నట్లు కొందరు సాక్షులు చెప్పారు. విజయ్ ప్రసంగించడం ప్రారంభించిన 3, 4 నిమిషాల్లోనే జనంలో ఒకరి తర్వాత ఒకరు స్పృహతప్పి పడిపోవడం మొదలైందని మరొకరు చెప్పారు. రద్దీలోకి అంబులెన్సులు రావడం అసాధారణ పరిస్థితికి కారణమైందని తెలిపారు. అనంతరం ఎంపీల బృందం కన్వీనర్ హేమమాలిని విలేకరులతో మాట్లాడుతూ... పెద్ద నటుడి ప్రచారానికి చిన్నపాటి రోడ్డును కేటాయించడం న్యాయం కాదన్నారు. పోలీసులు విశాలమైన స్థలాన్ని కేటాయించి ఉంటే ఇలా జరిగేది కాదని, తొక్కిసలాట ఘటనపై అనుమానాలున్నాయని చెప్పారు. కమిటీలో ఎంపీలు అనురాగ్ ఠాకుర్, తేజస్విసూర్య, బ్రజ్‌లాల్, శ్రీకాంత్ శిందే (శివసేన), అపరాజిత, రేఖాశర్మ, పుట్టా మహేశ్‌కుమార్(తెదేపా) ఉన్నారు. అనురాగ్ ఠాకుర్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ అవసరమన్నారు. త్రుటిలో తప్పిన ప్రమాదం: అంతకుముందు కోయంబత్తూర్ నుంచి 10 కార్లలో బృంద సభ్యులు, భాజపా నేతలు కరూర్ బయలుదేరారు. హేమమాలిని, అనురాగ్ ఠాకుర్, నయినార్ నాగేంద్రన్ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. కేజీ పుదూర్ చిన్నియంపాళయంలో ముందు వెళ్తున్న కారు డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో దానిని వీరి కారు ఢీకొట్టింది. ఎవరికీ గాయాలు కాలేదు.




## ప్రశాంత్ వర్మ సినిమా.. శుక్రాచార్యుడిగా ప్రముఖ నటుడు

'హనుమాన్' సినిమా తర్వాత దర్శకుడు ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్'తో బిజీగా ఉన్నారు. అయితే, ఇదే చిత్రంతో పాటు ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో అధీర, మహాకాళి మూవీస్ కూడా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా మహాకాళి చిత్రం నుంచి ఒక అప్‌డేట్ ఇచ్చారు. శుక్రాచార్యుడిగా అక్షయ్ ఖన్న నటించనున్నట్లు అధికారికంగా ప్రకటిస్తూ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా మహాకాళి సినిమాని చాలారోజుల క్రితమే ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌కు ప్రశాంత్ వర్మ స్టోరీ మాత్రమే అందిస్తున్నారు. దర్శకురాలు పూజ కొల్లూరు తెరకెక్కిస్తున్నారు. అక్షయ్ ఖన్నా రీసెంట్‌గా వచ్చిన ఛావా సినిమాలో ఔరంగజేబు పాత్రలో మెప్పించిన విషయం తెలిసిందే. ఇండియాలోనే తొలి లేడీ సూపర్ హీరో మూవీగా మహాకాళి రానుందని ప్రచారం జరుగుతుంది.




## కాంతార హీరోయిన్ రుక్మిణి వసంత్ అడ్వెంచరస్ సర్ఫింగ్.. ఎక్కడికెళ్లిందో మరి..!

కొన్ని రోజులుగా కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో మార్మోగిపోతున్న పేరు రుక్మిణి వసంత్ దీనిక్కారణం ఈ బెంగళూరు భామ నటిస్తోన్న కాంతార చాప్టర్ 1. అక్టోబర్ 2న ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా కన్నడ, తెలుగుతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవలే విడుదల చేసిన కాంతార ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తుండగా.. ఇందులో రుక్మిణి వసంత్ కనకవతి పాత్రలో కనిపించబోతున్నట్టు తెలియజేశారు మేకర్స్. కాగా ఇన్ని రోజులుగా షూటింగ్ కమిట్‌మెంట్స్, ప్రమోషన్స్‌తో బిజీబిజీగా గడిపిన రుక్మిణి వసంత్ కాంతార చాప్టర్ 1 విడుదలకు ముందు కాస్త రిలాక్సింగ్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. బ్లాక్ సూట్ స్పోర్ట్స్ వేర్‌లో సముద్రతీరనా సర్ఫింగ్ చేసింది. సముద్ర అలలు సాగర తీరానికి ఉధృతంగా కొట్టుకువస్తున్నా ఏ మాత్రం భయపడకుండా స్నగ్ డైవింగ్ సూట్‌లో అడ్వెంచరస్ రైడ్ చేసి ఔరా అనిపిస్తోంది. సర్ఫ్‌బోర్డుపై ప్రొఫెషనల్ అథ్లెట్‌లా చాలా కాన్ఫిడెంట్‌గా రైడ్ చేసింది. ఫ్యామిలీతో కలిసి బీచ్ తీరాన సరదాగా షికారు చేసింది.

## 'ఆర్యన్' టీజర్ అప్డేట్ ఇచ్చిన మేకర్స్

కోలీవుడ్ హీరో విష్ణు విశాల్ ఏకంగా ఆరు భారీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టి ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నాడు. విభిన్న కథలు ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. విష్ణు విశాల్ నటిస్తున్న సినిమాల్లో 'ఆర్యన్' ఒకటి. ప్రవీణ్ దర్శకత్వంలో రాబోతున్న ఈ మూవీని ఆర్యన్ రమేష్, సుబ్రా సమర్పణలో విష్ణు విశాల్ స్టూడియోస్ నిర్మిస్తోంది. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, వాణి భోజన్ హీరోయిన్లుగా నటిస్తుండగా.. డైరెక్టర్ సెల్వరాఘవన్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. యాక్షన్ చిత్రంగా తెరకెక్కుతుండగా.. 'ఆర్యన్'లో విష్ణు విశాల్ పవర్ ఫుల్ పోలీస్ అధికారిగా నటిస్తున్నాడు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన టీజర్ సెప్టెంబర్ 30న విడుదల కాబోతున్నట్లు తెలుపుతూ చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా షేర్ చేశారు. ఇక ఇందులో విష్ణు విశాల్ గన్ పట్టుకుని కూర్చొని ఉండగా.. చుట్టూరా మాస్క్ ధరించిన కొంతమంది వ్యక్తులు ఉన్నారు. పోస్టర్‌లో.. "పర్‌ఫెక్ట్ పోలీస్ ఆఫీసర్.. ఓ హత్య కేసులోని నేరగాళ్లను పట్టుకోగలడు. రేపు ఫస్ట్ క్లూ ఇవ్వబోతున్నాం" అని రాసుకొచ్చారు. ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో అక్టోబర్ 31న థియేటర్స్‌లోకి రాబోతుంది.






## ఆ సీన్లు కట్.. మళ్లీ ఓటీటీలోకి నయనతార వివాదాస్పద సినిమా అన్నపూరణి..!

లేడీ సూపర్ స్టార్ నయనతార టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం అన్నపూరణి నయనతార 75వ ప్రాజెక్టుగా వచ్చిన ఈ చిత్రాన్ని నీలేష్ కృష్ణ డైరెక్ట్ (డెబ్యూ) చేశాడు. సనాతన బ్రాహ్మణ అమ్మాయి అయిన అన్నపూరణి తన ఇంటి నుండి బయటకు వెళ్లి దేశంలోనే అతిపెద్ద, ఉత్తమ చెఫ్ కావాలని బలంగా కోరుకుంటుంది.

అన్నపూరణి తన కలలను సాధించడానికి ఎలా ముందుకు వస్తుందనే నేపథ్యంలో సాగే ఈ సినిమాలో కొన్ని సన్నివేశాలు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని విశ్వహిందూ పరిషత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో నెట్‌ఫ్లిక్స్ గతేడాది ఈ సినిమాను తొలగించింది. నయనతార క్షమాపణలు కూడా చెప్పింది. అయితే ఈ మూవీ మళ్లీ ఓటీటీలోకి రీఎంట్రీ ఇచ్చింది. రేపటి నుంచి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. అయితే కేవలం హిందీలో మాత్రమే అందుబాటులో ఉండనుంది.

గతంలో వివాదానికి కారణమైన సన్నివేశాలను మేకర్స్ తొలగించారు. ఈ నేపథ్యంలో మూవీ రన్‌టైం 10 నిమిషాలు తగ్గింది. అన్నపూరణి 2 గంటల 15 నిమిషాల టైంతో జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుందన్నమాట. ఈ సినిమా చుట్టూ వివాదం నెలకొని ఇప్పటికే ఏడాదిన్నర దాటింది. మరి ఇన్నాళ్లకు తిరిగి ఓటీటీలోకి వస్తున్న నయనతార సినిమాను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. జియో స్టూడియోస్, నాడ్ స్టూడియోస్, ట్రైడెంట్ ఆర్ట్స్ బ్యానర్లపై జతిన్ సేతి, ఆర్ రవిచంద్రన్ సంయుక్తంగా నిర్మించారు. జై, సత్యరాజ్, కేఎస్ రవికుమార్, రెడిన్ కింగ్‌స్లే, అచ్యుత్ కుమార్, కుమారి సచు, రేణుక, కార్తీక్ కుమార్, సురేశ్ చక్రవర్తి కీలక పాత్రల్లో నటించారు. ఎస్ థమన్ సంగీతం అందించాడు.

## 'మ్యాంగో పచ్చ' సినిమా టీజర్ అప్డేట్ ఇచ్చిన కాజల్

కన్నడ యంగ్ హీరోయిన్ కాజల్ కుందర్ వరుస అవకాశాలు అందుకుంటూ క్రేజీ బ్యూటీగా మారింది. ప్రస్తుతం ఈ అమ్మడు 'మ్యాంగో పచ్చ' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ మూవీతో కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ మేనల్లుడు సంచిత్ సంజీవ్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఇందులో మాలాశ్రీ, మయూర్ పటేల్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. వివేకా దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రాన్ని సుప్రియాన్వి పిక్చర్స్, కెఆర్‌జి స్టూడియోస్ బ్యానర్స్‌పై కార్తీక్, యోగి రాజ్, సుప్రియాన్వి నిర్మిస్తున్నారు. షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నవంబర్ 5న విడుదల కాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన కాజల్ అప్డేట్స్ రిలీజ్ చేస్తోంది. 'మ్యాంగో పచ్చ' టీజర్ సెప్టెంబర్ 12: 34గంటలకు రాబోతున్నట్లు తెలుపుతూ.. ప్రపంచంలోకి 'మ్యాంగో పచ్చ' మొదటి అడుగు పడబోతోంది. దీనిని కిచ్చా సుదీప్ లాంచ్ చేయనున్నారు అని వెల్లడించింది. దీంతో నెటిజన్లు ఫైర్ ఎమోజీలు షేర్ చేస్తున్నారు.



Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com